నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
మంగళవారం | జనవరి 23, 2024 | www.navatelangana.com

సమగ్ర కులగణన చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీ ఆర్ కృష్ణయ్యలను కలిసిన బీసీ నాయకులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్ కోరారు సోమవారం హైదరాబాదులోని సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య లను కలిశారు. బీసీ రిజర్వేషన్ పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు నామినేటెడ్ పోస్టులలో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సంక్షేమ పథకాలలో బీసీలకు అందే విధంగా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్ గౌడ్, చౌగాని వెంకన్న గౌడ్, వాటి పాక వినయ్ తదితరులు ఉన్నారు.

సర్పంచ్‌ల పదవీకాలం పెంచాలంటూ వినతి



నవతెలంగాణ-దేవరకొండ

సర్పంచ్‌ల పదవీకాలం 6 నెలలు పెంచాలని రాష్ట్ర సర్పంచ్‌ల కమిటీ సోమవారం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్, ఐఏఎస్ అధికారి స్మితాసబర్వాల్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించాలని మరియు 16 నెలల ఎస్ఎఫ్‌సి పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు భూమన్న యాదవ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జూలూరి ధనలక్ష్మి బాల నారాయణగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్లా శంకర్, పాండుగౌడ్, మహేందర్ రెడ్డి ,వివిధ జిల్లా నుండి వచ్చిన సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా.. రైతు వేదికలు

సమావేశాలు లేవు.. అవగాహన లేదు
వ్యవసాయ సీజన్ ప్రారంభమైనా మారని పరిస్థితి
కోట్లు వెచ్చించినా.. నెరవేరని ప్రయోజనం..
ఉమ్మడి జిల్లాలో 304 రైతు వేదికలు



నవతెలంగాణ-నల్లగొండటౌన్

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు వేదికలు ఉమ్మడి జిల్లాలో చాలా చోట్ల అలంకారప్రాయంగా ఉన్నాయి. వ్యవసాయ అధికారులను కలవాలంటే మండల కేంద్రానికో, జిల్లాకేంద్రానికో వెళ్లాల్సిన పనిలేకుండా గ్రామీణ ప్రాంతాల్లోనే రైతు వేదికలు నిర్మించారు. ప్రతిరోజూ క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులు అక్కడికే వచ్చేలా రైతులు కూడా అక్కడికి వెళ్లి అధికారులను కలుసుకునేలా ప్రణాళికలు రూపొందించారు. కానీ రైతు వేదికల్లో అరకొర సౌకర్యాలు ఉండడం, నీటి వసతి లేకపోవడం, ఫర్నిచర్ లేకపోవడం, విద్యుత్ సౌకర్యం కూడా లేకపోవడంతో జిల్లాలలో వ్యవసాయ అధికారులు రైతువేదికలకు వెళ్లడం లేదు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, యాంత్రీకరణ, చీడ పీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూసార పరీక్షలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా, ఆయిల్‌పాం సాగుతో పాటు ఇతర పంటలన్నింటిపై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో రూ.22లక్షల నుంచి రూ.25లక్షలు వెచ్చించి రైతు వేదికలు నిర్మించారు. రైతువేదికల నిర్వహణ కోసం ప్రతినెలా రూ.9వేలు ఇవ్వాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాలో చాలాచోట్ల రైతు వేదికల నిర్వహణ కోసం కొన్నాళ్లుగా మెయింటెనెన్స్ నిధులు చెల్లించకపోవడంతో ఏఈఓలే నిర్వహణ భారం వెచ్చించాల్సి వస్తోంది. ఆ నిర్వహణ కోసం చేసిన ఖర్చును బిల్లులు పెట్టుకుంటే ప్రభుత్వం నుంచి వస్తాయో, లేదో తెలియని పరిస్థితి నెలకొంది. నల్లగొండ నియోజకవర్గంలోని ఓ మండలంలో రైతువేదికల నిర్వహణకు 23 నెలలుగా ఇవ్వాల్సిన మెయింటనెన్స్ ఖర్చులు (ప్రతినెలా రూ.9వేలు) చెల్లించడం లేదని తెలిసింది. నల్లగొండ జిల్లాలో 33 మండలాలు ఉండగా, మొత్తం 140 రైతు వేదికలు, సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉండగా, మొత్తం 82 రైతువేదికలు, యాదాద్రి జిల్లాలో 17 మండలాలకు 82 రైతువేదికలు ఏర్పాటుచేశారు. కొన్ని మండలాల్లో రెండు నుంచి నాలుగు దాకా రైతువేదికలను ఏర్పాటు చేయగా, కొన్నిచోట్ల ఏఈఓలకు కార్యాలయాలుగా ఉపయోగపడుతున్నాయి. గ్రామ, మండల, జిల్లాస్థాయి రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటుచేసి ఎన్నుకున్న సభ్యులు, చైర్మన్లకు ప్రభుత్వపరంగా ఏవిధమైన నిధులు రాకపోవడంతో వారికి నిరాశే మిగిలింది.

రైతువేదిక నిర్వహణ ఖర్చులు ఇలా..

రైతువేదిక నిర్వహణకు ప్రభుత్వం రూ.9వేలు కేటాయిస్తుండగా, పరిశుభ్రత, కాపలాదారు ఖర్చులకు రూ.3,000, విద్యుత్ ఛార్జీలు రూ.1,000, శిక్షణ కార్యక్రమాలకు రూ. 2,500, స్టేషనరీ, జిరాక్స్‌కు రూ.1,000, మంచినీటి సదుపాయానికి రూ.500లు, మరుగుదొడ్ల నిర్వహణకు రూ.1000 వెచ్చించాల్సి ఉంది. ఏడాదిగా ఆ నిధులు మంజూరుకాకపోవడంతో ఏఈఓలే భరిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో గతేడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు ఐదు నెలలకు రూ.4,67,500లు విడుదల చేసింది. 2022 ఆగస్టు నుంచి నేటి వరకు రైతు వేదిక నిర్వహణ కోసం గత ప్రభుత్వం ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు. జిల్లా వ్యాప్తంగా రైతు వేదిక నిర్వహణ నిధుల బకాయిలు రూ.88,56,000లు ఉన్నట్లుసమాచారం. దీంతో ఏఈఓలపై రైతు వేదికల నిర్వహణ భారం పడుతోంది.

వేదికల్లో అసాంఘిక కార్యక్రమాలు..

రైతు వేదికలు రైతులకు ఉపయోగకరంగా ఉండకపోవడంతో పాటు ఆయా వేదికల్లో కొన్ని చోట్ల అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకున్నట్లు చర్చ సాగుతోంది. చాలా చోట్ల గ్రామ శివారులో రైతు వేదికలు కట్టడంతో స్థానికులు, బాటన పోయేవారు మద్యం తాగుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నీటి సౌకర్యం లేదని వ్యవసాయ అధికారులు సమాచారమిచ్చినా కొన్నిచోట్ల మిషన్ భగీరథ కింద పైపులైన్లు వేయకపోవడంతో నీటివసతి లేదు. మరుగుదొడ్డి సౌకర్యం లేకపోవడంతో మహిళా ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. మునుగోడు మండలం కొంపెల్లి గ్రామంలో ఇంత వరకు రైతు వేదిక పూర్తిస్థాయిలో నిర్మాణం కాలేదు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలంలోని నెమ్మికల్‌లో రైతువేదిక నిర్మాణం అసంపూర్తిగా ఉంది. ఇక్కడి స్థలం తనదేనంటూ ఒక వ్యక్తి కోర్టును ఆశ్రయించారు. తుంగతుర్తి మండల కేంద్రంలో కూడా రైతువేదిక భవన నిర్మాణం పూర్తి కాలేదు. కాంట్రాక్టరుకు ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో అసంపూర్తిగానే వదిలేశారు. కోదాడ మండలం అల్లాపురం గ్రామంలో ఉన్న రైతు వేదిక జాతీయ రహదారి 65పై ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మందుబాబులకు నిలయంగా మారింది. తాళాలు వేస్తే పగులకొట్టి మరి అందులో మద్యం సేవిస్తున్నట్లు సమాచారం. మేళ్ళచెర్వు చింతలపాలెం మండలాల్లో ఐదు రైతు వేదికలు ఉండగా మూడు రైతువేదికల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఈ మూడు కూడా అసాంఘిక నిలయాలకు అడ్డాగా మారాయి. మోతె మండలం మామిళ్ళగూడెం, నామవరం, రావిపహాడ్ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు అసంపూర్తిగానే వదిలేశారు. కొన్ని మండలాల్లోని రైతు వేదికలకు ఫర్నీచర్ కూడా ప్రభుత్వం కేటాయించలేదు. ఒక టేబుల్, ఒక కుర్చీ మాత్రమే ఉన్నాయి. అంతేకాక ఏ రైతు వేదికకు వాచ్‌మన్ లేకపోవడం వల్ల ఫర్నీచర్ ఎత్తుకెళ్తున్నారు. కొన్నిచోట్ల తాళాలు పగులగొట్టి మరీ ఫర్నీచర్ దొంగిలిస్తున్నారు. నేరేడుచర్ల మండలంలో మొత్తం ఆరు గ్రామాల్లో రైతు వేదికలు ఉండగా రెండు గ్రామాల్లో శ్మశాన వాటికల పక్కన నిర్మించారు. జానలదిన్నె, చిల్లేపల్లి గ్రామాల్లో రైతు వేదికలను శ్మశాన వాటికల పక్కన నిర్మించడంతో అక్కడ సమావేశాలకు ఎవ్వరు వెళ్ళడంలేదు. ప్రతిరోజూ రైతు వేదికల్లో కూర్చోవాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో విధి లేని పరిస్థితుల్లో ఆ ప్రాంత వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి అధికారి రైతు వేదిక వద్దకు వెళ్తున్నారు తప్ప కూర్చోని పని చేసుకోవడానికి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.

కోట్లు వెచ్చించినా.. నెరవేరని ప్రయోజనం..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉపాధి నిధులతో పాటు వ్యవసాయ శాఖ నిధుల ద్వారా రూ.76కోట్లు వెచ్చించి సుమారు 304 రైతు వేదికలు నిర్మించారు. రాష్ట్రంలో చాలా మండలాల్లో రైతు వేదికలు ఉపయోగంగా లేకుండా ఉంటున్నాయని, ఉన్నతాధికారులు ఒత్తిడి చేసినప్పుడు మాత్రమే అప్పుడప్పుడు రైతువేదికలను తెరిచి కాసేపు మాత్రమే క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులు కూర్చుంటున్నారని తెలుస్తోంది. రైతు వేదికల్లో వ్యవసాయ అధికారులు కూర్చుంటే రైతులు వారికి సమస్యలు చెప్పుకునే అవకాశం ఉంటుంది. మండల కేంద్రాల్లో, ముఖ్యమైన పట్టణాల్లో ఉన్న రైతు వేదికల్లో మాత్రం తనిఖీలు ఉంటాయన్న ఆలోచనతో కొంత వరకు వ్యవసాయ శాఖ అధికారులు కూర్చుంటున్నా మారుమూల గ్రామాల్లో, అధికారులు తనిఖీలు ఉండవని భావిస్తే మాత్రం క్షేత్రస్థాయి అధికారులు మొక్కుబడిగా వచ్చిపోతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా వివిధ రకాల పంటలకు వచ్చే తెగుళ్ల గురించి, నూతన రకాలు వేయడం గురించి, ఎరువులు, విత్తనాల వాడకం మొదలు ఇతర అంశాలపై వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకుందామంటే అధికారులు అందుబాటులో ఉండటం లేదు. గతంలో వానాకాలం పంటల సాగు ప్రారంభానికి ముందు గత ప్రభుత్వం పల్లెబాట వంటి కార్యక్రమం నిర్వహించి రైతులను వార్షాకాలంలో అవగాహన కల్పించేది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా అటువంటివి నిర్వహించకపోగా, ఆ కార్యక్రమం పూర్తిగా రద్దయింది.



ప్రజాసమస్యల పరిష్కార వేదికే ప్రజావాణి

- గత ప్రభుత్వంలో నిర్జీవంగా ప్రజావాణి
- ప్రజలు కోరిన ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుంది
- ఇకనుండి ప్రజావాణికి వచ్చే సమస్యలని తూచా తప్పక పరిష్కరిస్తాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కారవేదికే ప్రజావాణి అని కాంగ్రెస్ ప్రభుత్వం నుండే ప్రారంభం అయిందని, గత ప్రభుత్వంలో నిర్జీవంగా ప్రజావాణి ప్రజలు కోరిన ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇకనుండి ప్రజావాణికి వచ్చే సమస్యలని తూచా తప్పక పరిష్కరిస్తామన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి,జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించి అనంతరం మాట్లాడారు. ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారం చేయాలని అక్కడి కక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కరెంట్ సరఫరా సమస్య లేకుండా విద్యుత్ శాఖకు నిధులు మంజూరు చేసినట్లు, ఎస్పిడిసిఎల్ ఎస్ఈని ఆదేశించారు. అంతరాయం లేకుండా ట్రాన్స్ఫార్మర్‌లు ఏర్పాటు చేసి టెండర్ పిలిచి పనులు చేపట్టాలని, నల్గొండ పట్టణంలో కూడా విద్యుత్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో ప్రజల నుండి అందిన వినతులు అధికారులు సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి దరఖాస్తు దారులకు రిప్లై పంపాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఒక కోటి 50లక్షలు దరఖాస్తులు స్వీకరించి నట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రూ.20 కోట్లతో ఐటీఐ వద్ద నిరుద్యోగ యువతకు శిక్షణ నందించెలా స్కిల్ డెవలపమెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు, ఈ నెల 26 న శంఖు స్థాపన వేయనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి కలెక్టరేట్ వద్ద 10 ఎకరాలు స్థలంలో లే అవుట్, రోడ్లు పూర్తి చేసి జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. ఏయంఆర్పి ప్రాజెక్ట్ 510 కోట్ల రూ.లతో లైనింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని, రూ.350 కోట్ల లతో డిస్ట్రి బ్యూటరిలు కూడా రిపేర్‌లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎస్ఎల్బిసి కెనాల్ పనులు వ్యయం పెరిగినందున ప్రభుత్వ ఆమోదం తో పనులు చేపడతామని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,ఇంఛార్జి మున్సిపల్ కమిషనర్ అబ్బ గోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భార్గవి మృతిపై విచారణ జరిపించాలి

- తక్షణమే ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-నల్గొండటౌన్

మల్లేపల్లి ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలోదాసరి భార్గవి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, కార్యదర్శి కంభంపాటి శంకర్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేవరకొండ నియోజకవర్గంలోని మల్లెపల్లి మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి దాసరి భార్గవి ప్రార్థన సమయంలో కళ్ళు తిరిగి కిందపడి పోయిందన్నారు. ఆ సమయంలో సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్‌చేసి మృతిగల కారణాల పైన సమగ్ర విచారణ జరిపి, ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకునే విధంగా చర్యలు తీసుకోని ఆకుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. గతంలో కూడా చండూర్ ఎస్సీ బాలుర పాఠశాలలో కూడా ఒక విద్యార్థి కాలు పై గంజి నీళ్ళు పడి విద్యార్థిని ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సీ గురుకులలాల ఆర్‌సీఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు.

బీజేపీ జిల్లా అధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ-చింతపల్లి

బీజేపీ నల్గొండ జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డిని సోమవారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య మరియు బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాగిళ్ల సైదులు, గ్యార గోపాలు, గ్యార యాదగిరి ఉన్నారు.

ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత

- ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత అని సూపర్వైజర్లు మాధవి, లీలా కుమారి అన్నారు అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా సోమవారం పట్టణంలోని ఇస్లాంపురం, హనుమాన్ పేటలో వేరువేరుగా కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిడిపిఓ మమత ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలో బాలికల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలికలను చదువునిచ్చి ఎదగనివ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం జి. నాగమణి, టీచర్లు ఏ. పద్మ, స్వాతి, ఎస్ కే సాజిద్ అలీ, అంగన్వాడి టీచర్లు సుజాత, సంధ్య, మంగ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని మృతి పట్ల అనుమానం ఉంది: ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దాసరి భార్గవి అనే విద్యార్థిని మృతి పైన అనుమానం ఉందని పూర్తి స్థాయిలో విచారణ జరిపి విద్యార్థిని తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్ బుడిగే వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం విద్యార్థి మృతి చెందడం పట్ల గురుకులాల జిల్లా ఆర్‌సిఓ అరుణ కుమార్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మహి, పాషా, శివ, రవీందర్ ఉన్నారు.




కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-కేతేపల్లి

మహిళా సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులను సోమవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ఎన్నికల ముందు తాము ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ప్రభుత్వం ఏర్పడగానే రెండు గ్యారెంటీలను అమలు చేసి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి మహిళల సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని చాటుకున్నామని అన్నారు.. ఈ 100 రోజులలో ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేసి తీరుతామని చెప్పారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 33 చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెరుమళ్ల శేఖర్ , పిఏసిఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, తహసీల్దార్, ఎస్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీఓ వై హరికృష్ణ, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో వస్తువులు దగ్ధం

నవతెలంగాణ-త్రిపురారం

సోమవారం నాడు బెజ్జి కల్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో ఉన్న సామగ్రి దగ్ధం అయిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, రెవెన్యూ అధికారులు సమాచారం ప్రకారం బేజ్జి కల్ గ్రామానికి చెందిన కందుకూరు పాపయ్య స్లాబ్ ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా టీవీ , ఫ్యాన్ కరెంట్ స్విచ్ బోర్డ్ లో మంటలు పుట్టడం తో పక్కన ఉన్న బట్టలు ఇతర సామగ్రి కాలి బూడిదయింది. ఇంట్లో బియ్యం, కొంత నగదు కూడా కలిపోయినట్లు తెలిసింది. సుమారుగా రూ.80 వేల రూపాయల నష్టం జరిగినట్లు రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ ఐ సైదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారుల సమావేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఈనెల 24వ తేదీన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారుల సమావేశం, పిఎఫ్ఎంఎస్‌పై ఒకరోజు వర్క్ షాప్ కూడా నిర్వహించడం జరుగుతుందనీ ఇట్టి సమావేశానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అందరూ తప్పకుండా హాజరు కావాలని కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంజియూ ఉపకులపతి ప్రొఫెసర్ సిహెచ్ గోపాల్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.

ఓటర్ నమోదుకు అవగాహన కల్పించాలి

- కలెక్టర్ హరిచందన దాసరి
- ఎమ్మెల్సీ ఎన్నికల పై అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరంగల్,ఖమ్మం,నల్లగొండపట్టభద్రుల(గ్రాడ్యుయేట్స్) నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికలలో అర్హులైన పట్టభద్రులను ఓటర్‌గా నమోదు చేయుటకు విస్తృత ప్రచారం నిర్వహించి అవగాహన కలిగించాలని రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పట్టభద్రుల ఎంఎల్సి నియోజక వర్గ ఉప ఎన్నికపై నియోజకవర్గ పరిధిలోని నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల కు సంబందించిన అదనపు కలెక్టర్‌లు (రెవెన్యూ), అర్డిఓలు సహయ రిటర్నింగ్ అధికారు లతో సమావేశం నిర్వహించి ఓటర్ నమోదు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,కనీస వసతులు,డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లు ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరినీ ఓటర్‌గా నమోదు చేసుకునేలా అవగాహన కలిగించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుకు 1 నవంబర్ 2023, అనగా ఈ క్వాలిఫైయింగ్ తేదీకి మూడు సంవత్సరాల ముందు అనగా 1 నవంబర్ 2020 నాటికి డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తర్ణులై ఉండాలని తెలిపారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటుహక్కు వినియోగించుకున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటరు జాబితా చెల్లదని, అర్హత కలిగిన (గ్రాడ్యుయేషన్ కలిగి ఉండి నియోజకవర్గంలో సాధారణ నివాసియైన) ప్రతి ఒక్కరు తాజాగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని కలెక్టర్ తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తుకు 6ఫిబ్రవరి వరకు ఆఖరు తేదీ అని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోదలచినవారు ceotelangana.nic.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 4 ఏప్రిల్ నాడు తుది ఓటర్ల జాబితా పబ్లికేషన్ చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలు గుర్తించి కనీస సదుపాయాలు కల్పించాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లు ఏర్పాటు, బ్యాలెట్ బాక్స్‌లు ఎన్ని అందు బాటులో ఉన్నవి,ఎన్ని అవసరం నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నల్గొండ, వరంగల్, ఖమ్మం నియోజక వర్గ పరిధి లోని అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), అర్డిఓ లు సహయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 5, 6న హాలో బీసీ-ఛలో ఢిల్లీ

- కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఫిబ్రవరి 5, 6న జరిగే బీసీల మహా ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ కోరారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన దేశ జనాభాలో 50శాతం జనాభా గల బీసీ లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు లేవు పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని చట్టసభలలో బీసీలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని అలాగే బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బీసీ రిజర్వేషన్లు 50 శాతం కుప్పించాలని బీసీల విద్యా ఉద్యోగ రిజర్వేషన్లపై క్రిమిలేయర్ ఎత్తివేయాలన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అన్నారు ఫిబ్రవరి 5, 6 తారీఖున జరిగే పార్లమెంటు ముట్టడికి ప్రతి నియోజకవర్గంలో నుండి బీసీ లందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్లపూడి శ్రీను, చిలకల మురళి యాదవ్, రాయించు నరసింహ, ఎర్రబెల్లి గంగాధర్, నరేష్, కోల అశోక్, పగిళ్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి: ఎస్పీ చందనా దీప్తి



నవతెలంగాణ నల్గొండ టౌన్

ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ చందనా దీప్తి అన్నారు. ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 20 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదుల పై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | జనవరి 23. 2023 | www.navatelangana.com

వార్డుసభ్యునికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిలుకూరు

ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కారణంగా తొంటి ఎముక విరిగిపోవడంతో తాను ఆందోళన చెందానని నారాయణపురం గ్రామ సర్పంచ్ తమనబోయిన శంకర్ అన్నారు.సోమవారం మండలంలోని నారాయణపురం గ్రామ సర్పంచ్ తెలిపిన వివరాల ప్రకారం..తనతో పాటు ఒకటవ వార్డు సభ్యునిగా ఎన్నికైన కొండా లచ్చయ్య ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కారణంగా ఆస్పత్రుల్లో చికిత్స పొందు తున్న లచ్చయ్యను పరామర్శించి తన వంతు ఆర్థికసాయంగా రూ. 5వేలు అందజేశారు.దీంతో వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బందిని, సర్పం చ్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాసమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చింతలపాలెం

మండలంలో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ రైతుజేఏసీ నాయకులు మోర్తాల నాగిరెడ్డి సోమవారం కలెక్టర్ వెంకట్రావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీవెన్స్‌డే సందర్భంగా కలెక్టర్‌ను కలిసి మండలంలో ఉన్న సమస్యలను వివరించామన్నారు. స్పందించిన కలెక్టర్ ఎంపీడీఓకు లెటర్ పంపించారన్నారు.



ప్రజాసమస్యలపై వెంటనే స్పందించాలి

- అధికారులు సమన్వయం పాటించాలి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సమస్యల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వేబేక్స్ ద్వారా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సీహెచ్ ప్రియాంకతో కలిసి నిర్వహించారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి 17 దరఖాస్తులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారన్నారు.సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే ఫిర్యాదుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధించిన శాఖ అధికారులకు ఆదేశించారు ఈరోజు స్వీకరించిన దరఖాస్తులలో తాసిల్దార్ కార్యాలయాలకు 12 దరఖాస్తులు వచ్చినవని అధికారులు మండలాలు జరిగే ప్రజావాణి కార్యక్రమాలలో ప్రజల సమస్యలు పరిష్కరించనందుకే జిల్లా కార్యాలయంలో జరిగే ప్రజావాణికి వస్తున్నారని మండల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జనవరి 26 తేదీన జరిపే ఓటర్స్ డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, నాలుగు నియోజకవర్గాలలో ఓటర్స్ డే పై జరుగుతున్న రంగోలి, కబడ్డీ, పోటీలలో విజేత అయిన వారిని 24 వ తారీఖున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గాల వారీగా గెలిచిన కబడ్డీ టీములకు పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి, అలాగే మహిళలకు నిర్వహించే రంగోలి పోటీలలో నాలుగు నియోజకవర్గాల్లో గెలుపొందిన మొదటి, ద్వితీయ, తృతీయ,12 టీములకు 25వ తారీఖున కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సూర్యాపేట పట్టణంలోని పెరేడ్ గ్రౌండ్ నందు జరిగే రిపబ్లిక్‌డే నందు బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. ఈకార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తమ సిబ్బందితో పాల్గొనాలని తెలిపారు.ఓటర్స్ డే సందర్భంగా ప్రతిజ్ఞ కూడా ఉంటుందని తెలిపారు.రిపబ్లిక్ డే దినోత్సవం పట్టణంలోని



నిర్వహించబడుతుందని పెరడు గ్రౌండ్లో నిర్వహించబడుతుందని వివిధ శాఖల అభివృద్ధిపై స్టాల్ ఏర్పాటు చేయాలని, పిల్లలకు సంస్కృతి కార్యక్రమాలు కొరకు అని ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్, జెడ్పీ సీఈవో సురేష్‌కుమార్, డీఎఫ్ఓ సతీష్‌కుమార్,సీపీఓ వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధి కల్పనాధికారి మాధవరెడ్డి,డీవైఎస్ వెంకట్‌రెడ్డి, డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ,ఎస్సీ అభివృద్ధి అధికారి శిరీష,డీపీఓ యాదయ్య, అగ్రికల్చరల్ అధికారి రామారావు నాయక్ పాల్గొన్నారు.

రాష్ట్ర సరిహద్దులు దాటిన కౌన్సిలర్లు

- ముంచుకొస్తున్న అవిశ్వాస గడువు
- స్విచ్ఛాఫ్ అయిన ఫోన్లు
- ఓటు కోసం ఎమ్మెల్సీ కోటిరెడ్డి దరఖాస్తు..?
- పట్టు సాధించే దిశగా ఇరువర్గాలు
- అవిశ్వాసం నెగ్గేనా....వీగేనా..!.

నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపల్ చైర్‌పర్సన్,వైస్‌చైర్మెన్లపై నెలకొన్న అవిశ్వాసఘట్టంతో కౌన్సిలర్లు రాష్ట్ర సరిహద్దులు దాటారు.రెండుగా విడిపోయిన బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు క్యాంపునకు తరలివెళ్లారు. ఆ పార్టీకి చెందిన దిలీప్‌రెడ్డి తన భార్య 31 వ వార్డు కౌన్సిలర్ నిఖిలను చైర్‌పర్సన్‌గా చేయడానికి పావులు కదపడంతో అవిశ్వాసం తెరపైకి వచ్చింది.ఇందులో భాగంగానే బీఆర్ఎస్‌కు చెందిన 16 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌కు చెందిన 8 మంది, బీజేపీ,బీఎస్పీలకు చెందిన 8మందితో కలుపుకుని 32 మంది కౌన్సిలర్లు అవిశ్వాసతీర్మానం నోటీస్‌ను కలెక్టర్‌కు ఇచ్చిన విషయం తెలిసిందే.దీంతో అప్పటి నుండి జిల్లా



కేంద్రంలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి.దిలీప్‌రెడ్డికి కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ కౌన్సిలర్లు మద్దతు ప్రకటిస్తున్నప్పటికి ఆయా పార్టీలకు చెందిన అగ్ర నాయకులు మాత్రం ఈ అవిశ్వాస ఎపిసోడ్‌లో బహిర్గతం కాలేదు.కానీ ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా ఈ అవిశ్వాస తతంగంలో వారి పాత్ర కూడా ఉండొచ్చని తెలుస్తోంది.ప్రధానంగా మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి టార్గెట్ గా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాత్రం అవిశ్వాసఘట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లుగా ప్రచారం నెలకొంది.ఆయనే స్వయంగా జగదీశ్‌రెడ్డి వైపు ఉన్న 15 మంది కౌన్సిలర్లలో కొందరితో మంతనాలు జరిపినట్లుగా తెలుస్తోంది.ఇదిగాక మాజీమంత్రి దామోదర్‌రెడ్డి కూడా ఒకరింట్లో జరిగిన పండుగ సందర్భంగా బీఆర్‌ఎస్‌లోఉన్న మాజీ కాంగ్రెస్ నాయకుడితో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం.ఇదిలావుండగా దిలీప్‌రెడ్డి శిబిరంలో ఉన్న ఒకరిద్దరు కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకొనేందుకు జగదీశ్‌రెడ్డి వర్గం విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇలా ఇరువర్గాలు కూడా అవిశ్వాస తీర్మానంపై ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటూ రాజకీయ వేడి రాజేశాయి.దీంతో వీరి మధ్య నెలకొన్న పరిణామాల నేపథ్యంలో అవిశ్వాసం నెగ్గాలని ఒక వర్గం మరొకరు వీగాలనే ఎత్తుగడలతో ఇరు వర్గాలు కూడా అవిశ్వాసాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.ఇందులో భాగంగానే ఇరు వర్గాలు కూడా తమ తమ కౌన్సిలర్లను రాష్ట్ర సరిహద్దులను దాటించారు.తెలిసిన సమాచారం మేరకు జగదీశ్‌రెడ్డి వర్గీయులు ముంబైకు వెళ్లినట్లుగా దిలిప్‌రెడ్డి కంట్రోల్‌లో ఉన్న వారు ఊటీకి వెళ్లినట్లు తెలుస్తోంది.ఇదిగాక కౌన్సిలర్ల సెల్‌ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసినట్లుగా తెలిసింది.ఇక ఇరువర్గాలు కూడా ఈ నెల 27న పురపాలక సంఘ కార్యాలయంలో జరిగే అవిశ్వాస తీర్మానం సమయానికి సూర్యాపేటకు రానున్నారు.కాగా జగదీశ్‌రెడ్డి వైపు ఉన్న వారిలో కొందరు అవిశ్వాస సమయంలో తనకు మద్దతు పలుకుతారని దిలిప్‌రెడ్డి శిబిరం కాన్ఫిడెంట్‌గా ఉంది. ఇక 32 మందిలో ఒక్కర్ని బయటికి లాగిన అవిశ్వాస తీర్మానం వీగిపోతుందనే స్కెచ్‌లో జగదీశ్‌రెడ్డి వర్గీయులు ఉన్నట్టు తెలిసింది.ఇకపోతే కాంగ్రెస్‌కు చెందిన ఎనిమిది మంది, బీజేపీకి చెందిన నలుగురు, బీఎస్పీకి చెందిన ఇద్దరు మొత్తంగా 14 మంది కౌన్సిలర్లు మాత్రం పట్టణంలోనే ఉండడం గమనార్హం. ఇదిలావుండగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి ఓటు హక్కు కోసం కలెక్టరేట్ లో దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం జరగలేదని తెలిసింది.ఇలా ఒకరికొకరు తమ ఎత్తుగడలతో అవిశ్వాసంపై పట్టుబిగిస్తున్నారు.అవిశ్వాసం నెగ్గి తీరుతామని దిలీప్ శిబిరం ఫుల్ కాన్ఫిడెంట్‌గా ఉండగా....వీగడం ఖాయమని జగదీశ్‌రెడ్డి వర్గీయులు భరోసాతో వున్నారు. మరి ఇందులో ఎవరిది పైచేయి అవుతుందో అనే ఉత్కంఠ నెలకొంది.

భారత్ జోడో యాత్రను అడ్డగించడం హేయమైన చర్య

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-నూతనకల్

అసోంలోని సోనిక్ పూర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను బిజెపి నాయకులు అడ్డుకోవడం హేయమైన చర్య అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.గత నవంబర్ లో 3000 వేల కిలోమీటర్లు యాత్రను నిర్వహించి కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల్లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత రాహుల్‌గాంధీకి దక్కిందన్నారు.దేశానికే దిక్సూచిగా మారుతున్న రాహుల్ గాంధీని చూసి బీజేపీ నాయకులు భయపడే ఇలాంటి కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని దేశ శ్రేయస్సు కోసం పాటుపడి నాయకుడిని ఎవరు ఆపలేరన్నారు.ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే ప్రజలు తప్పక బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకుడైన కేటీఆర్ కాంగ్రెస్, బీజేపీ



ఒక్కటేనని మాట్లాడడం సరికాదన్నారు.తన సోదరి లిక్కర్ స్కాం విషయంలో ఎవరితో భేరసారాలు ఆడారో చెప్పాలన్నారు.అసత్య, నియంతృత్వ పాలన,నకిలీ కట్టడాలు,దళితులు,గిరిజనుల వంచన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మాట్లాడే హక్కు, అవకాశం వారికి లేదని అన్నారు.రాష్ట్రంలో, దేశంలో డైనమిక్ మంత్రులు ఉన్నారని ఇక ఎవరి ఆటలు సాగబోవని, 130 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ రైతుల, శ్రామికుల,పేదల పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలలో విజయకేతనం ఎగరవేస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధకిషన్, మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డి, మహిళా అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న,నాయకులు కట్ట మల్లారెడ్డి,కళ్లెం కృష్ణారెడ్డి, పచ్చిపాల వెంకన్న,బండారు లింగారెడ్డి,వలమల్ల జయకర్, ఎస్‌కె ఫజ్లుల్ రెహమాన్, జటంగి గణేష్,పసుల అశోక్‌యాదవ్,తొణుకునూరి సైదులు,కొంగల నరేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

ప్రజలు ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు,ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు రామచంద్రనాయక్ అన్నారు.సోమవారం మండలపరిధిలోని బికుమల్ల గ్రామంలోని రామాలయంలో అయోధ్య రామ మందిరంలో నిర్వహించే బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలో నిర్వహించే సహస్ర అర్చన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలని ఆధ్యాత్మికతతోనే మనస్సుకు ప్రశాంతత లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి,రామసహాయం అనుపమ్‌రెడ్డి,చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మండలఅధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి,స్థానిక సర్పంచ్ బొల్లేపల్లి అశోక్,గుర్రం సత్యనారాయణ,తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి,నూతనకల్ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి,యాస ఎల్లారెడ్డి,జనతారెడ్డి,నరేష్, సుధాకర్,మస్కాపురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో...

తిరుమలగిరి: తిరుమలగిరి మండల కేంద్రం చౌరస్తాలో దాత దామెర విజయ సోమయ్య ఆధ్వర్యంలో వెయ్యి మందికి సరిపడా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల శ్రీను,మేడ బోయిన యాదగిరి, చేను శ్రీనివాస్,బత్తుల శ్రీధర్, నలిన్ కుమార్, గూడూరు కృష్ణ, అప్పం వెంకటేశ్వర్లు,రవి,మహేందర్ ఉపేందర్,ప్రకాష్, రమేష్ పాల్గొన్నారు.

చిలుకూరు: మండలంలోని ఆంజనేయ శ్రీరాముడి దేవాలయాల్లో జనం తండోపతండాలుగా వచ్చే దైవదర్శనం చేసుకున్నారు. మండల వ్యాప్తంగా అన్ని దేవాలయాల వద్ద దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా అన్నదానం నిర్వహించారు.

నేరేడుచర్ల: నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కోదండ రామాలయంలో భగవద్ధ్వజాన్ని ఏర్పాటు చేశారుమున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సై పరమేష్ భగవత్ ధ్వజాన్ని ఆవిష్కరించారు.ఖమ్మం సుందరకాండ శ్రీనివాసరావు బృందం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం ఏర్పాటు చేశారు. ఆలయం చేరుకున్న భక్తులకు అన్నప్రసాదం అందించారు.ఈ కార్యక్రమంలో కొనతం సత్యనారాయణరెడ్డి, చల్లా శ్రీలత రెడ్డి, పాల్వాయి రమేష్, స్వామి కృపాకర్, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, భువనగిరి అంజయ్య రాచకొండ శ్రీనివాస్, రమేష్, గోళ్ళ సుధాకర్, రమణారెడ్డి,జంగయ్య, శ్రీరామ్‌రెడ్డి, తాటికొండ శ్రీనివాస్‌రెడ్డి,మాశెట్టి మోహన్, విజయలక్ష్మి, వినాయకరావు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని రామాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మద్దిరాల, రెడ్డిగూడెం గ్రామాల్లోని భక్తుల దర్శనార్థం వేద పండితులు అనంత రామశర్మ వీధుల గుండా డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. వేదపండితులు అనంతరామశర్మ, విజయేంద్రచారిలు భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, శ్రీరామ భక్తులు వల్లపు రమేష్,చలం,దన్యాల శంభయ్య నాయుడు, తులసీదాస్,ముత్తినేని రమేష్,తెలుకుంట్ల అంజయ్య, లింగమూర్తి, రెడ్డిగూడెం సర్పంచ్ బరపటి ఉపేందర్, దేవాదాయ కమిటీ అధ్యక్షులు రెట్నేని వెంకటయ్య, సభ్యులు దగ్గుల రమేష్ యాదవ్,దుగ్యాల కిషన్ రావు, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

మార్క్స్,లెనిన్ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

నవతెలంగాణ-కోదాడరూరల్

మహేష్‌బాబు కథానాయకుడిగా విడుదల అయిన గుంటూరుకారం సినిమాలో విలన్ లకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టివారి పాత్రలను చెడుగా చూపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పీడీఎస్‌యూ జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అసభ్యకరంగా రాసిన మడత కుర్చీ బూతు పాటని తక్షణమే సినిమాలో నుండి తొలగించాలని సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్కు మతి భ్రమించిందన్నారు.ప్రపంచ కమ్యునిస్టు విప్లవకారులు, మార్క్ లిస్ట్ మహోపాధ్యాయుల పేర్లను ఈసినిమాలో విలన్స్‌కు పెట్టి సమాజానికి తప్పుడు అవగాహన కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.

కష్టజీవుల రాజ్యాన్ని నిర్మించిన మహానేత లెనిన్

నవతెలంగాణ-కోదాడరూరల్

కష్టజీవుల రాజ్యాన్ని నిర్మించిన మహానేత లెనిన్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ప్రపంచ కార్మికోద్యమ నేత శత వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేయడంలో తన వంతు కృషి చాలా ఉందని, ట్రేడ్ యూనియన్‌లు ఉండాలని చెప్పి తద్వారా పార్టీని ఎలా నిర్మించుకోవాలో అనేక సూచనలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు,సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, జిల్లా కమిటీ సభ్యులు దేవరవెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, షేక్‌సైదా, చిలుకూరు అనంతగిరి కోదాడ రూరల్ మండలాల కార్యదర్శులు నాగటి రాములు,రాపోలు సూర్యనారాయణ, అలసగాని బ్రహ్మయ్య, బి.స్వరాజ్యం, వై.వీరాంజనేయులు, ఎస్ జానయ్య, రామకృష్ణారెడ్డి ,వినోద్, కాటయ్య, షేక్ కబీర్దాస్, తదితరులు పాల్గొన్నారు.



'వేనేపల్లి దీపక్‌రావు మృతి బాధాకరం'

నవతెలంగాణ-కోదాడరూరల్

మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్‌రావు సోదరుడి కుమారుడు వేనేపల్లి దీపక్‌రావు మృతి బాధాకరమని రాష్ట్ర వ్యవసాయ కో-ఆపరేటివ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.సోమవారం పట్టణంలోని వేనేపల్లి చందర్‌రావు నివాసంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దీపక్ రావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చందర్ రావు ను పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, చింతకుంట్ల. లక్ష్మీనారాయణరెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, గుండపునేని కొండల్ రావు,సామినేని ప్రమీల, రమేష్,అంబడికర్ర శ్రీనివాసరావు,కర్రీ సుబ్బారావు, నాగేంద్రబాబు,రజనీకాంత్, కాళిదాసు. వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

చెరువు శిఖంలో గాతులు తీసిన ఐబీ అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మండలకేంద్రంలోని పెద్ద చెరువు నుండి పెద్దగుట్టకు రాయిని తరలిస్తున్నారనీ స్థానిక రైతులు చేసిన ఫిర్యాదు మేరకు మూడు రోజుల కింద విచారణ చేపట్టిన అధికారులు చెరువు శిఖం భూములకు రోడ్డు వేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసి సోమవారం ఇరిగేషన్ అధికారులు చెరువు శిఖం భూముల నుండి వేసిన రోడ్డును తొలగించారు. రోడ్డుకు అడ్డంగా గాతులు తవ్వారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో క్రషర్ యజమాని రోడ్డు వేసుకొని పెద్దగుట్టలో బ్లాస్టింగ్ చేస్తూ చెరువు నుండి రాయిని తరలిస్తున్నారని అధికారులు తేల్చారు.ఎఫ్టిఎల్ పరిధిలో ఎవరైనా తవ్వకాలు నిర్మాణాలు చేసినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని డీఈ నగేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ రామారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

పశువులను తరలిస్తున్న వాహనాలు పట్టివేత

నవతెలంగాణ-కోదాడరూరల్

అక్రమంగా రవాణా చేస్తున్న పశువుల వాహనాలను గ్రామీణ పోలీసులు పట్టుకున్న సంఘటన మండల పరిధిలోని గుడిబండ గ్రామ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది.రూరల్ హెడ్ కానిస్టేబుల్ జంగం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకార.. గుడిబండ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహి స్తుండగా రెండు డీసీఎం వాహనాల్లో అక్రమంగా ఒడిస్సా రాష్ట్రం నుండి మేళ్లచెరువు మీదగా హైదరాబాదుకు రవాణా చేస్తున్న 98 పశువులను పట్టుకున్నారు.శువులను గోశాలకు తరలించినట్లు నిందితులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

న్యాయం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

దళితబంధుపై విచారణ జరిపి మాకు న్యాయం చేసి డబ్బులు ఇప్పించాలని తిరుమలగిరి మున్సిపాలిటీలోని ఐదవ వార్డుకు చెందిన పోతరాజు మల్లేష్ తండ్రి ముత్తయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిన దళితబంధు స్కీమ్‌లో తను కిరాణాషాపు యూనిట్ ఎంచుకున్నారని, దానికి ఐదో వార్డుకు చెందిన ఒక వ్యక్తి ఒక ఉన్నత స్థాయిలో ఉండి అన్యాయంగా నాకు మొదటగా రూ.1,50,000 కిరాణా సామగ్రి, రూ.2,50,000 చేతికి అందించారని చెప్పారు. మిగతా డబ్బులు అడిగితే చాలా రోజులు తిప్పించుకొని రూ.60 వేలు చేతికి, మరొక రూ.60వేలు షెట్టర్ కిరాయికి ఇచ్చారన్నారు. మొత్తం రూ.10 లక్షల దళిత బంధు పథకంలో రూ.5.20లక్షలు మాత్రమే ఇచ్చారన్నారు. మిగిలిన డబ్బులు నాకు ఇవ్వమని పలుమార్లు అడిగిన పట్టించుకోవడంలేదని తెలిపారు. అధికారులు స్పందించి విచారణ జరిపి మిగిలిన డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

గాయపడిన ఇద్దరు మృతి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 17న మండల పరిధిలోని ఏనేకుంట తండాలో ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటనలో తండాకు చెందిన బానోతు రమేష్ జ్యోతిల కూతురు జోష్న (10) హైదరాబాదులో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించింది.మరొకరైన బానోతు అమృనాయక్ కూడా మృతి చెందాడు.దీంతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం మర్రికుంట, కోక్యనాయక్‌తండా గ్రామంలో బీటీరోడ్డు నిర్మాణ పనులకు సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందులసామేలు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మారుమూల గిరిజన తండాలకు రోడ్ల సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసే క్రమంలో నియోజకవర్గంలో పర్యటించిన అన్ని గిరిజన తండాల్లో రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాను గుర్తించానని తెలిపారు.గిరిజన తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతోనే మొదటగా తిరుమలగిరి మండలం మర్రికుంట, కోక్యతండాలకు సుమారు రూ.2.80కోట్లవ్యయంతో బీటీ రోడ్లను మంజూరు చేశానని చెప్పారు. తన పదవి కాలంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్లు, విద్య వైద్యంతో పాటు విద్యుత్ మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తానని చెప్పారు. ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యంతో పాటు విద్య వైద్యం విద్యుత్ అందుబాటులో ఉన్నప్పుడే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ స్నేహలత, జెడ్పీటీసీ అంజలి రవీందర్, సర్పంచ్ దేవానాయక్, ప్రేమ్‌ప్రసాద్, నాయకులు ఎలిసోజు నరేశ్, కందుకూరి లక్ష్మయ్య, జిమ్మిలాల్, దాచేపల్లి వెంకన్న పాల్గొన్నారు.



కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా రాములుగౌడ్

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన రేసు రాములుగౌడ్‌ను కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎన్నుకున్నట్టు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ తెలిపారు.సోమవారం ఆయన నియామకపత్రాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాములుగౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు జన్నారెడ్డి వివేక్‌రెడ్డి,యాస జనతారెడ్డి, యల్లారెడ్డి,మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,కాసోజు మదనాచారి పాల్గొన్నారు.



'కార్మిక, కర్షక ఐక్యతతో మోడీ విధానాలను వ్యతిరేకిద్దాం'

నవతెలంగాణ-కోదాడరూరల్

కేంద్రంలో అధికారం ఉన్న మోడీ సర్కార్ అనుసరిస్తున్న రైతాంగ కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా జనవరి 26న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు.సోమవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన కార్మిక కర్షక ఐక్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాములు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని బహుల జాతి కంపెనీలకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగాన్ని సమాధి చేసి ప్రైవేటు బహుళ జాతి కంపెనీలకు ప్రభుత్వ పరిశ్రమలు అమ్ముతున్నాడని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని తుంగలో తొక్కి వ్యవసాయకూలీలకు వ్యతిరేకంగా మోడీ సర్కారు ప్రయత్నిస్తుందని విమర్శించారు.సీఐటీయూ నాయకులు బచ్చలకూరి స్వరాజ్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, జిల్లా సహాయకార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా నాయకులు మిట్ట గడుపుల ముత్యాలు, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి, డీవైఎఫ్ఐ నాయకులు నాగటిరాములు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు ఎస్‌కె. సైదా, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జానయ్యఆర్య రామకృష్ణారెడ్డి, సయ్యద్ హుస్సేన్, అలసగాని బ్రహ్మయ్య, గడ్డం వినోద్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | జనవరి 23. 2024 | www.navatelangana.com

శంకరన్న ఎంపిక పట్ల అభినందనలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా అందోజు శంకరాచారి నీ రెండవసారి ప్రకటించినందుకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి అందోజు శంకరాచారి కి మండల కమిటీ అధ్యక్షులు చిరాగోని మహేష్ యాదవ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులకు అండదండగా ఉండేది కేవలం బిఎస్పి అన్నారు.వచ్చే పార్లమెంటు, సర్పంచ్ ఎన్నికల్లో బిఎస్పి పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.బీసీ కుల గనన జరగాలన్న,మండల్ కమిషన్ అమలు కావాలన్నా బిఎస్పి కే సాధ్యం అన్నారు.

ప్రభుత్వ విప్‌ను సత్కరించిన ఐరెని నవీన్ కుమార్

నవతెలంగాణ-రాజాపేట



ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్యను రాజాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ సోమవారం శ్రీరాముల ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా శాలువాతో ఘన ంగా సత్కరించారు. నోటు బుక్కులు, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ బీసీ సంఘం కార్యదర్శి జూ కంటి ప్రవీణ్ కుమార్, పాండవుల బసవయ్య ఆడెపు శ్రీశైలం, గౌటే లక్ష్మణ్, రంజి నాయక్, విట్టల్ నాయక్, గుమ్మగాను నర్సింలు, కందుకూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

26న సంయుక్త కిసాన్ మోర్చా ర్యాలీ

- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ కొల్లూరి రాజయ్య

నవతెలంగాణ-భువనగిరి



ఈ నెల 26న జిల్లాకేంద్రంలో సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ కొల్లూరి రాజయ్య కోరారు. దేశం కోసం శ్రమిస్తున్నకార్మిక, రైతుల జీవితాలు, జీవనోపాధిపై నిరంతరాయంగా అనాగరిక దాడులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. సోమవారం స్థానిక ఎన్పీ హోటల్లో సంయుక్త కిసాన్ మోర్చా (ప్రజా సంఘాల) ఆధ్వర్యంలో కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం రైతాంగ, కార్మిక ప్రజా వ్యతరేక నల్ల చట్టాల విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ రౌండ్ టేబుల్టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదన్నారు. రైతు నల్ల చట్టాలను తీసుకోచ్చిందని, రైతు పోరాటం వలన మోడీ ప్రభుత్వం దిగివచ్చిందని అన్నారు పరిపాలనా అధికారాలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల హక్కులనుకాలరాస్తోందన్నారు. ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తుందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నిరంకుశంగా రద్దు చేసి, కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చిందన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నామని, సామాన్య ప్రజలు, విద్యార్థి, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు, రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి గోరేటి రాములు, బొల్లు యాదగిరి, మామిడాల సోమయ్య, గడ్డం మంకయ్య, బర్మా బాబు, అధ్యక్షవర్గంగా వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, బీఎస్పీ రైతు సంఘం అధ్యక్షులు బట్టు రాంచంద్రయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేవిడి ఉప్పలయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, ఏఐకెఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి చిరబోయిన రాజయ్య, నాయకులు బబ్బురి పోశెట్టి, రమేష్, ఉప్పల కొమరయ్య, తెడ్డు ఆంజనేయులు, సామల శోభన్ బాబు, సత్య కుమార్, నర్సింహా రెడ్డి, సామల భాస్కర్, అంజి బాబు పాల్గొన్నారు.

8న కేరళ ప్రజలకు సంఘీభావంగా జరిగే కార్యక్రమాలను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి



కేరళపై కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు నిరసనగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 8న జరిగే సంఘీభావ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఆ సంఘం మండల కన్వీనర్ ల సమావేశం జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల,పేదల పక్షాన పనిచేస్తున్న కేరళ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. అక్కడి గవర్నర్ అరిఫ్ మహమ్మద్ ఖాన్ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన అనేక బిల్లులను అనుమతించకుండా బీజేపీ కార్యకర్తల గా ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేస్తూన్నారని విమర్శించారు. కేంద్రం నుండి రావాల్సిన రాష్ట్ర వాటాను ఇవ్వకుండా కేరళ ఇబ్బందులకు గురిచేస్తుందనీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలను ఇబ్బందులకు గురిచేస్తున్నదన్నారు. అన్ని రాష్ట్రాలలోనూ కార్మికులపైన ప్రభావం ఉంటుందని అందుకే కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 8న అన్ని మండల కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మల దగ్ధం కార్యక్రమంలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోపి జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, గొరిగే సోములు, జిల్లా సహాయ కార్యదర్శి బోడభాగ్య, సుబ్బూర్ సత్యనారాయణ, మండల కన్వీనర్లు తోటి వెంకటేష్ సామ శ్రీనివాస్ రెడ్డి, పోతార బోయిన సత్యనారాయణ నాయకులు బత్తుల దాసు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని సోలిపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి కృష్ణారెడ్డి, తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తునికి మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు విషయం తెలుసుకున్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, సోమవారం బాధితులను పరామర్శించారు.అనంతరం అయోధ్య రామ మందిరం ప్రతిష్ట లో భాగంగా చీకటిమామిడి కోదండరామస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందరాజు గౌడ్,ఎంపిటిసి శ్రీహరి నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యులు బీర్ల రాజేశ్వర్ యాదవ్, రామిడి జంగారెడ్డి, మాజీ ఎంపిటిసి రామస్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, హనుమంత్ రెడ్డి, రెడ్డి నాయక్, శంకర్ నాయక్, పలు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు కూతురు అకాల మరణం చెందగా, అదేవిధంగా సముద్రాల నరసింహులు, గంధ మల్ల కిష్టయ్య, ఆలేటి అరుణ అనారోగ్యం కారణంగా మృతి చెందగా , మృతుల కుటుంబ సభ్యులను, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ప్రగాఢసానుభూతి తెలియజేశారు. చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో ఆలేరు, యాదగిరిగుట్ట బి ఆర్ ఎస్, మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, కర్రె వెంకటయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్జి,ల్లా నాయకులు గడ్డమీద రవీందర్ గౌడ్, కొలుపుల హరినాథ్, ఆడెపు బాలస్వామి, మురిగాడి వెంకటేష్, గ్యదపకపాక నాగరాజు, రచ్చ రామనరసయ్య, సర్పంచ్ కోటగిరి పండరి, వడ్ల శోభన్ బాబు, కౌన్సిలర్ బేతి రాములు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లులు పాశికంటి శ్రీనివాస్, పత్తి వెంకటేష్, వార్డు అధ్యక్షులు ఆలేటి బాలకిషన్, కటకం మల్లేష్, దయ్యాల సంపత్ , వెంకటేష్ , గణేష్, ఫయాజ్ శివ మల్లు, బాలరాజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

51వ రాజ్య స్థరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2023-24 ఫలితాలు విడుదల

నవతెలంగాణ-భువనగిరిరూరల్



జిల్లా స్థాయి 51వ రాజ్య స్థరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2023-24 (సైన్స్ ఫేయిర్) ను ఆన్లైన్ ద్వారా నిర్వహించినట్లు డీఈఓ నారాయణరెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం సైన్స్ ఫేయిర్ యొక్క ప్రధాన అంశము,-సమాజం కోసం శాస్త్ర, సాంకేతికతలు కాగా సైన్స్ ఫేయిర్ ప్రదర్శనకు ఈ 5 ఉపఅంశాలలో జిల్లావ్యాప్తంగా అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల నుండి 250 రిజిస్ట్రేషన్‌లు రాగా, అందులో నుండి 205 ప్రదర్శనలను విద్యార్థులు ఆన్లైన్ ద్వారా అప్లోడ్ చేసి పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలను ఆన్లైన్ ద్వారానే న్యాయ నిర్ణేతలు మూల్యాంకనము చేసి, ప్రతీ అంశం నుండి ఉత్తమ ప్రదర్శనలను ఎన్నుకున్నారు. సోమవారం రాష్ట్ర స్థాయికి ఎన్నికైన ప్రదర్శనల ఫలితాలను జిల్లా విద్యాశాఖాధికారి డా.కె నారాయణరెడ్డి విడుదల చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో కూడా మన జిల్లాను ప్రథమ స్థానంలో నిలిచేట్లు , అలాగే విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ పాల్గొనారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కావెంజర్ గా 20 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న భూపతి మీనమ్మ ఇటీవల నా ఆరోగ్యంతో మృతి చెందిన జరిగింది. వారి కుటుంబానికి గిరెడ్డి భాస్కర్ రెడ్డి 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలే విజయకుమార్ చీర మహిపాల్, భూపతి బాలరాజ్ ,భూపతి కిషన్, రాములు, గాలయ్య, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ విగ్రహ ప్రతిష్ట వేడుకలు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి సోమవారం, అయోధ్య రామ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అక్కడ నిర్వహిస్తున్న సంస్కృతిక కార్యక్రమాలు నాట్యాలను, వీక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరికొండ సత్యనారాయణ, ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, భరత్ గౌడ్ పాల్గొన్నారు.

పారుపల్లిలో రాములవారి ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని పారుపల్లి లో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని సోమ వారం ఘనంగా నిర్వహి ంచడం జరిగింది. డప్పు చప్పులతో ర్యాలీ నిర్వహించి విగ్రహ ప్రాణ ప్ర తిష్ట కార్య క్రమాని ఘనంగా నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్య క్రమానికి తోర ణాలు, అన్నదాన కార్యక్ర మానికి సహకరించిన దాత కట్కూరి విజయ్ కుమార్ రెడ్డిని గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి, బర్మా శ్రీశైలం బుడిగే కరుణాకర్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రావుల ఉపేందర్, గిరెడ్డి జితేందర్ రెడ్డి, కాలే మహేష్, తాడూరి రవి, జానకి రాముడు, మధు, రాస మల్ల మహేష్, కృష్ణ, నర్సింలు,రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి: అయోధ్య రామమందిరంలో బలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పురపాలక కేంద్రంలోని .శాంతినికేతన్ హై స్కూల్ విద్యార్థులు సోమవారం బలరాముడు, సీత, లక్ష్మణుడు , హనుమంతుడు వేషధారులతో పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల గణేష్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులుతడాకా వెంకటేశం చిట్యాల్ శ్రీనివాస్ చిక్క కృష్ణ శాంతినికేతన్ పాఠశాల ఎడ్ల తిరుమలరెడ్డి, శ్యామల, లలిత, సంధ్య, శారద, రవళి, సంతోష, అంకిత, మౌనిక పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్: చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో అయోధ్య బలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా స్థానిక రామాలయంలో సోమవారం రాములవారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శాగ చంద్రశేఖర్ రెడ్డి పంతంగి లింగా చారి అందజేసిన ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాతరాజు సత్యం ఎంపిటిసి బోయ ఇందిరసంజీవ ఉప సర్పంచ్ బోయ లింగస్వామి గ్రామ పెద్దలు శాగ రఘునందన్ రెడ్డి జాజుల అంజయ్య బాతరాజు ఆగయ్య కడగంచి చలమంద రాజు సుర్వి రాజు దూడల బిక్షం గౌడ్ పాలకూర్ల జంగయ్య గౌడ్ అంతటి రమేష్ గౌడ్ చినకాని మల్లేష్ యాదవ్ శాగ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం ప్రతిరోజు ఉదయం పూట అల్పాహారం కై తీరుపల్లి చక్రధర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. సాయంకాలం స్నాక్స్ కొరకై ఇందూరు వెంకటరెడ్డి నాన్నగారి జ్ఞాపకార్థంకై అందజేస్తునమాని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల మల్లయ్య, గ్రామ సర్పంచి భైరపాక లక్ష్మిపాఠశాల చైర్మన్ క్యాదరగల్ల రాజయ్య, భైరపాక రామచంద్రయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కుల మతాలకతీతంగా పూజలు నిర్వహించడం హర్షణీయం

నవతెలంగాణ-ఆలేరుటౌను



కులా మతాలకతీతంగా ప్రజలందరూ ఒక వేదికపై సామూహికంగా, వ్రతాలు పూజలు నిర్వహించడం అర్హనీయమని, శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండి రాజుల శంకర్ అన్నారు. ఆలేరు పట్టణంలో సోమవారం అయోధ్య శ్రీరామ మందిరంలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భాన్ని పురస్కరించుకొని, ఆలేరు మండలంలోని కొలనుపాక, టంగుటూరు, షారాజీపేట , మంతపురి, శర్బనాపురం, గొలనుకొండ, రాఘవాపురం, మంతపురి తో పాటు వివిధ గ్రామాలలో రామాలయాలలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలేరు పట్టణంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, పోచమ్మ దేవాలయం, రెడ్డిగూడెం రామాలయం, శివాలయం, సాయి గూడెం రామాలయం ల లో, సంతోషిమాత దేవాలయం వద్ద, అయోధ్య బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టకు మద్దతు తెలుపుతూ ఆలేటి రంగన్న పంతులు , వేదాటి రామన్న పంతులు, వేదాటి సత్యనారాయణ శాస్త్రి,కిషోర్ శాస్త్రి, ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. సీతారామచంద్రస్వామి, లక్ష్మణ , ఆంజనేయ సమేత, ఉత్సవమూర్తులను ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. పోచమ్మ దేవాలయం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. సామూహిక వ్రతాలతో ఐక్యత పెరుగుతుందన్నారు. అక్షింతలను భక్తులకి వితరణ చేశారు. అనంతరం ఆయా ఆలయ ప్రాంగణాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వాడ వాడల దీపారాధన చేశారు. ఆలయాలను సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల రద్దీతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. ఇళ్ల వద్ద దీపాలు వెలిగించి భక్తులు బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిప్పు అంటుకొని నేత వస్త్రాలు దగ్ధం

నవతెలంగాణ-రామన్నపేట



ప్రమాదవశాత్తు నిప్పుఅంటుకొని నేతవస్త్రాలు దగ్ధమైన సంఘటన మండలంలోని సిరిపురం గ్రామంలో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే... గ్రామానికి చెందిన కొంగరి బాలరాజు చేనేత వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం ఇంట్లో దేవుని దగ్గర దీపం వెలిగించి, అనంతరం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో సహా గ్రామంలోని రామాలయానికి వెళ్లారు. కొద్దిసేపటికే ఇంట్లో నుండి పొగలు వస్తుండడంతో చుట్టుపక్కల వారు బాలరాజుకు సమాచారం అందించడంతో ఇంటికి వచ్చి తాళంతీసి చూడగా బెడ్‌షీట్లు, నూలు దగ్ధమవుతూ కనిపించాయి. వెంటనే నీరు పోసి మంటలు ఆర్పారు. దేవుడి దగ్గర వెలిగించిన దీపంలో నూనె లేకపోవడం అందులో వేసిన వత్తి కూడా కనిపించకపోవడంతో ఎలుక వచ్చి నూనె తాగి వత్తిని లాక్కెళ్ళి నూలు దగ్గర వదిలితే ఈ ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భావిస్తున్నారు. సుమారు రూ.50వేల నష్టం జరిగినట్లు బాధితుడు బాలరాజు కంటతడి పెడుతూ తెలిపారు. ఇటీవల మండల కేంద్రంలో సైతం ఇంచుమించు ఇదే సంఘటన చోటు చేసుకున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒక ఇంట్లో సెల్ఫులో దేవుడి చిత్రపటాల దగ్గర దీపం వెలిగించగా నూనె కారుతూ దీపం కింద వేసిన కాగితం కాలిపోయి ఆ క్రింద ఉన్న నూనె ప్యాకెట్ల పైపడి అనంతరం బియ్యం, వస్త్రాలు ఇతర విలువైన వస్తువులు కూడా దగ్ధమైన సుమారు లక్ష వరకు నష్టం వాటిలినట్లు సమాచారం.

జిల్లాస్థాయి మాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో శ్రీనివాస రామానుజన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



జిల్లాస్థాయిలో గణితఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాస్ టాలెంట్ టెస్టులో మండలంలోని వడపర్తి గ్రామంలోని శ్రీనివాస రామానుజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ ఉత్తమ ప్రతిభ కనబరిచిన్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు సోమవారం తెలిపారు. తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో భువనగిరి గర్ల్స్ హైస్కూల్లో నిర్వహించినటువంటి డిస్టిక్ లెవెల్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ 2023లో వడపర్తి ఎస్ఆర్ స్కూల్ విద్యార్థులు జిల్లా రెండవ ర్యాంకు టీ అఖిల్ కుమార్, మూడవ ర్యాంకు డి హర్షిత సాధించగా వారిని తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి నరేంద్ర స్వామి, విద్యార్థులను మెమెంటో, సర్టిఫికెట్లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో, సోను సార్, వెంకట్ రెడ్డి సార్, జిల్లా గణిత ఉపాధ్యాయులు, పాఠశాల డైరెక్టర్లు పాండల రాజకుమార్, డి శ్రీశైలంలో విద్యార్థులను అభినందించారు.

ఎన్‌పీఆర్‌డీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రామన్నపేట



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) 2024 నూతనక్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్, మండల అధ్యక్షులు నాగు నరసింహ, మండల ఉపాధ్యక్షులు తాటిపాముల జంగయ్య, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మరణించిన ఉడుగుల రవి, వడ్ల కొమురయ్య కుటుంబాలను గ్రామ సర్పంచ్, వడ్ల నవ్య శోభన్ బాబు సోమవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూపాయలు 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్ల నరసయ్య ,పాండరి కనకరాజు , నాగయ్య, సుధాకర్, ఉప్పలయ్య, గిరబోయిన కనకయ్య, మాజీ సర్పంచ్ ఉడుకుల రవి ,ఉడుగుల శ్రీనివాసు, కృష్ణ ,పరుశు రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: రాజాపేట మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు ఆడెపు సత్యం ఇటీవల అనారోగ్యంతోమృతిచెందాడు. వారి కుటుంబానికి. రేగు ఫౌండేషన్ ద్వారా 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. .ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రేగు అనిత సిద్ధులు, కాకల్ల ఉపేందర్ , కనకయ్య, మల్లేశం, ,సకినాల ఉపేందర్, పొట్ట బత్తిని వెంకన్ననరహరి, వెంకటేశం, ఉపేందర్, ఆడెపు జగన్, వెంకన్న, కూర ఉప్పలయ్య, కర్రె కనకయ్య, దోమల శ్రీశైలం, ఎర్రగోకుల మల్లయ్య ,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-బీబీనగర్

మండల కేంద్రం లో ఉన్న శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయంలో పి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పివి శ్యాంసుందర్రావు సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయోధ్య పుణ్యక్షేత్ర శ్రీరామ మందిరంలో శ్రీ బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా వేణుగోపాల్ స్వామి ఆలయంలో అన్నదానం చేపట్టినట్లు పి.వి.శ్యామ్ సుందర్ రావు తెలిపారు.సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అయోధ్య లో జరుగుతున్న మహోత్సవ కార్యక్రమాన్ని తెరపై ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, జెడ్పీటీసీ గోళి ప్రణిత పింగళ్ రెడ్డి, ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు సామల వేణు, బెండ ప్రవీణ్, పొట్ట నవీన్, టంటం జాహంగీర్, సోమ గోపాల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామీణ యువతీ, యువకులకు చక్కని అవకాశం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ హరిత ఉపాధి కౌశల్య యోజన ద్వారా ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ ఆర్ టి ఆర్ ఐ డైరెక్టర్ లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్స్ బేసిక్ కంప్యూటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్, మూడు నెలల శిక్షణకు ఇంటర్మీడియట్ , అకౌంట్స్ అసిస్టెంట్ ట్రాలీ, మూడు నెలల శిక్షణకు బీకాం, కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్ మూడు నెలల శిక్షణకు ఇంటర్మీడియట్ ఆటోమొబైల్ టు వీలర్ సర్వీసింగ్ , సెల్ఫోన్, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రీషన్ డొమెస్టిక్, సోలార్ సిస్టం ఇన్సులేషన్ సర్వీసింగ్ నెలల శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థులు 18 నుండి 35 ఏండ్ల వయస్సు కలిగి ఉన్న గ్రామీణ ప్రాంత అభ్యర్థులు సర్టిఫికెట్లు, ఫొటోతో ఈనెల 29న సంస్థలో అందజేయాలని పేర్కొన్నారు.

అఖిల భారత గౌడ సంఘం జిల్లా యువజన ఉపాధ్యక్షునిగా పవన్ గౌడ్

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని పహిల్వాన్ పురం కు చెందిన వట్టిపెల్లి పవన్ గౌడ్ అఖిల భారత గౌడ సంఘం జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా, వట్టిపెల్లి అజర్ గౌడ్ లను మండలం యువజన విభాగం అధ్యక్షులుగా అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ల వేములయ్య గౌడ్ హైదరాబాద్ లో సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన యువకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లం భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 15 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన గోద గోవర్ధన్ గాయపడ్డాడు. రాజీవ్ స్మారక ట్రస్ట్ చౌటుప్పల్ కార్యదర్శి ఎంఏ ఖయం ఆర్గనైజింగ్ కార్యదర్శి నల్ల నరసింహ చేతుల మీదగా సోమవారం ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో 15వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య ఉప సర్పంచ్ గంగాపురం గంగాధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చేవెళ్లి కృష్ణ,కుర్నాల వెంకటేష్,వనం రాజు,ఆకుల మధు,మైలారం రాములు,కుర్నాల రవీందర్,పల్లం పాపయ్య,ఎర్ర విక్రం గౌడ్,బాతరాజు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య ?

నవతెలంగాణ-దేవరకొండ

చున్నీతో ఉరి వేసుకుని ఓ వివాహిత మృతి చెందిన ఘటన సోమవారం పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని హనుమాన్ నగర్ చెందిన బుస రాజు కలమ్మ వెంకటయ్య దంపతులకు చెందిన రాణి(23) ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పడిందని తెలిపారు. ఈమెకు గతంలో రెండు పెళ్లిళ్లు అయ్యాయి. విడాకులు తీసుకోవడం జరిగింది. మృతురాలి తల్లి బూసరాజు కలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజాధనం దుర్వినియోగ లెక్కలన్నీ తేలుస్తాం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గత ప్రభుత్వం హయాంలో ప్రజా ధనం దుర్వినియోగం అయింది. ఆ లెక్కలన్నీ తప్పక తేలుస్తామని అని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్న మంత్రి ప్రజావాణి అనంతరం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్షాల మాటలను ప్రజలు నమ్మవద్దని ఇచ్చిన హామీలన్నీ 100 రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. మేనేజ్మెంట్ కోటాల వచ్చిన ఎమ్మెల్యే కరెంటు బిల్లులు కట్టొద్దు అనడం వంటి వాక్యాలు మానుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



మూడవరోజు అసెంబ్లీలో చర్చ జరిగిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ హయాంలో 20 ఏళ్ల క్రితం రిటైర్డ్ అయిన ప్రభాకర్ రావు ను సీఎండీ గా పెట్టుకొని కోట్ల రూపాయల అవినీతి చేశారని నేడు 87 వేల కోట్ల రూపాయల నష్టంలో విద్యుత్ సంస్థ ఉందని అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ 29 వేల కోట్లకు సాంక్షన్ చేసి నామినేషన్ వేశారని అది నేడు 50 వేల కోట్లకు పెరిగింది అన్నారు. నేడు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో కి తీసుకొచ్చారని మండిపడ్డారు. గతంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ గా చేసిన రిస్వికి బాధ్యతలను అప్పగించి ఇప్పుడిప్పుడే విద్యుత్ సంస్థను గాడిలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. కాళేశ్వరం పేరు మీద లక్ష 70 వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయిందని ఆ లక్షల రూపాయలను కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు చెల్లించాలని ప్రజలు లేఖలు రాయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పనులను ప్రారంభిస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తత్వవేత్తలు మార్గదర్శకులు

- వారి స్ఫూర్తితో ఉద్యమాలు చేయడం అభినందనీయం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కేవీపీఎస్ మహనీయుల స్ఫూర్తి క్యాలండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

సమాజంలో వేలునుకున్న అసమానతలు కుల వివక్షకు వ్యతిరేకంగా తమ జీవితాంతం పోరాడిన మహనీయులు సామాజిక తత్వవేత్తలు మనందరికీ మార్గదర్శకులని, ఆ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ ముందుకు సాగుతూ సామాజిక ఉద్యమాలు చేయడం అభినందనీయమని రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభినందించారు. సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కెవిపిఎస్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను కెవిపిఎస్ జిల్లా నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం కేవిపియస్ నల్లగొండ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ నిర్వహిస్తున్న సామాజిక ఉద్యమాలు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని, ప్రతిఘటన శక్తిని పెంపొందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, కమిషన్ కోసం ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టం కోసం కెవిపిఎస్ పోరాటాలు నిర్వహించి అనేక చట్టాలను సాధించిందన్నారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టం ద్వారా రావలసిన నిధులు పక్కదారి పడుతున్నాయని దళిత, గిరిజనులకు అందవలసిన నిధులను దారి మళ్లించకుండా దళితుల అభ్యున్నతికే ఖర్చు చేయాలని అన్నారు. నేటికీ కొనసాగుతున్న కులవివక్ష అంటరానితనం సామాజిక అణిచివేతలకు వ్యతిరేకంగా కెవిపిఎస్ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు పరుష రాములు, జిట్టా నాగేష్, కోడి రెక్క రాధిక, చేతివృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, జిల్లా ఆఫీసు బేరర్స్ ద్రైద శ్రీను, గాదే నరసింహ, బొల్లు రవీందర్, ఒంటెపాక కృష్ణ, చిలుముల రామస్వామి, దండు రవి, తక్కెళ్ళపల్లి శ్యామ్, ద్రైద దేవయ్య, దున్న అచ్చులు, బొల్లంపల్లి రవి, మేకల వెంకన్న, కొత్త ప్రసాదు, మాతంగి రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అరాచకం

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి
- కూల్చి వేసిన యువజన భవనం సందర్శన



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

శాంతియుతంగా ఉన్న ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అరాచకాలు సృష్టిస్తుందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం మల్లాపురంలో కూల్చి వేసిన యువజన భవనంను సందర్శించారు. యువజన సంఘం భవనం కూల్చి వేత పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధుల మాటలు పట్టుకుని అధికారులు తప్పు చేయడం దారుణమన్నారు. అధికారులు విచక్షణ కోల్పోయారన్నారు. భవనాన్ని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుని అధికార కార్యకలాపాలు వినియోగించే అవకాశం ఉందన్నారు. శాంతియుతంగా ఉన్న ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అరాచకాలు సృష్టిస్తుందన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో శ్మశాన వాటిక, డంపింగ్ యార్డ్‌లను కూల్చేస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అంటే అధికార పార్టీ భయానికి లోనవుతున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మల్లాపురం సర్పంచ్ కర్రె వెంకటయ్య మాట్లాడుతూ గతంలో తన మీద ఫిర్యాదు చేసిన వ్యక్తి ఎమ్మెల్యేకు చెప్పడం ఎమ్మెల్యే అధికారుల మీద ఒత్తిడి తేవడం జరిగిందన్నారు. ఎంక్వయిరీ కూడా జరిిందని లిఖితపూర్వకంగా కూడా రాసి ఇచ్చానని తెలిపారు. తనమీద మీద ఎలాంటి ఆరోపణలు చేశారో వాటిని నిరూపించాలన్నారు. 20 గుంటల భూమిని కబ్జా చేశానని, రైతు వేదిక పేరు మీద 25 లక్షల రూపాయలు గవర్నమెంట్ నుంచి తీసుకున్నానని, మీటర్ కూడా ప్రభుత్వం పేరు మీదనే ఉందని కంప్లైంట్ చేశారన్నారు.. దానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కూడా విచారణ చేయమని ఆదేశించారని తెలిపారు. ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా అర్ధరాత్రి సమయంలో బిల్డింగును కూల్చడం సమంజసం కాదన్నారు. యువత, రైతులు మీటింగు పెట్టుకోవడానికి సొంత నిధులతో కట్టించానన్నారు. ఈ కార్యక్రమంలో చొల్లేరు సర్పంచ్ తోటకూరి బీరయ్య, పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రామ్ రెడ్డి, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ గౌడ్, బీర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలన్నీ అమలు చేస్తాం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



కాంగ్రెస్ హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలన్నీ అమలు చేస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శబరి గార్డెన్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. మండలంలో 106 చెక్కులను లబ్దిదారులకు అందించి మాట్లాడారు. లబ్దిదారుల నుంచి తీసుక్నున్న అభయహస్తం దరఖాస్తులను అధికారులు త్వరలోనే విచారణ జరిపి అర్హులు అందరికీ పథకాలను అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్. పద్మ ఎంపిడిఓ యాదగిరి రెవిన్యూ ఇన్స్పెక్టర్, తరుణ్ మాజీ జెడ్పిటిసి అలుగువెల్లి రవీందర్ రెడ్డి, సత్తయ్య కాంగ్రెస్ పార్టీ మండల ఆదేక్షులు బత్తుల ఉష య్య వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగారం

నాగారం మండల కేంద్రంలో సోమవారం స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గ్రామంలో మంచినీటి కొరత ఉందని ప్రజాపాలన కార్యక్రమంలో దృష్టికి తీసుకువచ్చారన్నారు.ప్రజల సమస్యలు తీర్చడమే ప్రథమ కర్తవ్యంగా భావించి తన సొంతఖర్చుతో వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు పూనుకున్నానని తెలిపారు.గత పాలకుల పాలనలో 9 సంవత్సరాలు తీవ్ర మంచినీటి సమస్యలు ఎదుర్కొన్నారన్నారు.నెల రోజుల్లో వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు మంచి నీళ్లు అందించాలని నాయకులను గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అనురాధ కిషన్‌రావు,మండల నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, అనంతల వెంకటయ్య, పానుగంటి నర్సింహారెడ్డి, కన్నెబోయిన అంజయ్య, పాశం యాదవరెడ్డి,బయ్యం వెంకన్న ,మంగదొడ్ల దశరథ, కొలిపాక సాయికుమార్, ఎలుక కరుణాకర్, గద్దల సైదులు, చంద్రశేఖర్, పరుశరాములు, నరేష్,మహేష్,వెంకటేష్, రమేష్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.





గణపవరం గ్రామాభివృద్ధి కృషి చేస్తా

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గణపవరం గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డిని గణపవరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై గ్రామ అభివృద్ధి కోసం సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు.స్పందించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ గ్రామ సమస్యలపై సానుకూల స్పందించారన్నారు.గణపవరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈర్ల సీతారాంరెడ్డి,ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందుసుమన్‌రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఇండియా సిమెంట్స్‌పై చర్యలకు వినతి

నవతెలంగాణ-దామరచర్ల

కాలుష్య కారకమైన దామరచర్ల మండలంలోని వాడపల్లి పరిధిలోని ఇండియా సిమెంట్స్ పై చర్య తీసుకోవాలని కోరుతూ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ హైదరాబాద్ లో పరిశ్రమ ల శాఖ ముఖ్యకార్యదర్శి కి సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా సిమెంట్స్ నుండి వెలువడుతున్న కాలుష్యం వలన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అల్లాడుతున్నట్టు చెప్పారు. పంట చెలపై కూడా కాలుష్యం ప్రభావం ఎంతో ఉందని చెప్పారు. సగానికి సగం పంటల దిగుబడి పడిపోయినట్లు చెప్పారు. పరిశ్రమ ఉద్యోగుల కాలనీకి చెందిన డ్రైనేజీ నీరు కృష్ణా నదిలో కలుస్తూ కలుషితం చేస్తుందని చెప్పారు. ఇష్టాను సారంగా బ్లాస్టింగ్స్ నిర్వహిస్తుండడం తో ప్రజలు భయాందోళనకు గురైతున్నట్లు చెప్పారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మొండి చెయ్యి చూపించినట్లు చెప్పారు. తక్షణమే విచారణ జరిపించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. లేదంటే స్థానికులతో కలిసి పరిశ్రమ ఎదుట ఆందోళన చేయనున్నట్లు వివరించారు..

ఆదర్శలో ఎస్ఎంసీ ఎన్నికకు ఆహ్వానం

నవతెలంగాణ-నిడమనూరు

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఈనెల 24న పాఠశాల ఆవరణలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రంజిత సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఎన్నిక లో 6వ తరగతి నుండి 8వ తరగతి చదివే విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొనాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా ఈ నెల 24వ తారీఖున ఉదయం పదకొండు గంటలకు పాఠశాలకు వచ్చి విద్యా యాజమాన్య కమిటీ ఎన్నికల్లో పాల్గొనాలని తెలిపారు.

భార్గవి మృతిపై విచారణ జరిపించాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-చింతపల్లి

మల్లేపల్లి ఎస్సి బాలికల గురుకుల పాఠశాలలోదాసరి భార్గవి మృతిపై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ డిమాండ్ చేశారు.దేవరకొండ నియోజకవర్గంలోని మల్లెపల్లి మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థి దాసరి భార్గవి సోమవారం ఉదయం ప్రార్థన సమయంలో కళ్ళు తిరిగి కిందపడి పోయింది. ఆ సమయంలో సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసిమృతి గల కారణాల పైన సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించడంతో పాటూ వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. గతంలో కూడా చుండూరు ఎస్సి బాలుర పాఠశాలలో ఒక విద్యార్థి కాలుపై గంజి నీళ్ళు పడ్డా ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సి గురుకులలాల ఆర్‌సిఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిత, మానస, కీర్తి, రమేష్, కార్తీక్ వంశీ, తరుణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



'నిజాన్ని నిర్భయంగా రాసే దినపత్రిక నవతెలంగాణ'

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతినిత్యం ప్రజా సమస్యలను వెలికితీసి, ఇటు ప్రభుత్వానికి మరియు అధికారులకు నిర్భయంగా వార్తల ద్వారా చేరవేసే దినపత్రిక నవతెలంగాణ దినపత్రిక అని పలువురు రాజకీయ ప్రముఖులు అన్నారు. అనంతరం నవతెలంగాణ క్యాలెండర్‌ను పోలేపల్లి రాంనగర్ గట్టు పీర్ల దర్గా లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దొంతం సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, అంగిరేకుల గోవర్ధన్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, మాజీ ఎంపీటీసీ కాసారపు శ్రీను,మాజీ సర్పంచ్ కొప్పుల జంగయ్య, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మునుకుంట్ల శేఖర్ గౌడ్, బొల్లగోని జంగయ్య గౌడ్, పడకంటి మదర్ గౌడ్,గడియా లింగం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కోడిదూటి శంకర్, దొంతగోని శేఖర్ తదితరులున్నారు.



ఓటర్ నమోదుకు ప్రచారం నిర్వహించాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరంగల్,ఖమ్మం,నల్లగొండపట్టభద్రుల(గ్రాడ్యుయేట్స్) నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికలలో అర్హులైన పట్టభద్రులను ఓటర్ గా నమోదు చేయుటకు విస్తృత ప్రచారం నిర్వహించి అవగాహన కలిగించాలని రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పట్టభద్రుల ఎంఎల్సి నియోజక వర్గ ఉప ఎన్నికపై నియోజకవర్గ పరిధిలోని నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల కు సంబందించిన అదనపు కలెక్టర్‌లు (రెవెన్యూ), అర్డిఓలు సహయ రిటర్నింగ్ అధికారు లతో సమావేశం నిర్వహించి ఓటర్ నమోదు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,కనీస వసతులు,డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లు ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరినీ ఓటర్‌గా నమోదు చేసుకునేలా అవగాహన కలిగించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుకు 1 నవంబర్ 2023, అనగా ఈ క్వాలిఫైయింగ్ తేదీకి మూడు సంవత్సరాల ముందు అనగా 1 నవంబర్ 2020 నాటికి డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తర్ణులై ఉండాలని తెలిపారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటుహక్కు వినియోగించుకున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటరు జాబితా చెల్లదని, అర్హత కలిగిన (గ్రాడ్యుయేషన్ కలిగి ఉండి నియోజకవర్గంలో సాధారణ నివాసియైన) ప్రతి ఒక్కరు తాజాగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని కలెక్టర్ తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తుకు 6ఫిబ్రవరి వరకు ఆఖరు తేదీ అని తెలిపారు.ఫారం-18 దరఖాస్తులో గడువు తేదీలోగా గ్రాడ్యుయేట్, ఎపిక్ కార్డ్ సంబంధిత ధృవీకరణ పత్రాలతో సహా ఓటుహక్కు ఉన్న అర్డిఓ లేదా మండల తహశీల్దారుకి అందించాలని లేదా ఆన్ లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోదలచినవారు ceotelangana.nic.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.24 ఫిబ్రవరి నాడు డ్రాఫ్ట్ జాబితా పబ్లికేషన్ చేయనున్నట్లు, 24 ఫిబ్రవరి నుండి 14 మార్చ్ వరకు డ్రాఫ్ట్ జాబితాపై ఏమైనా క్లెయిమ్స్ లేదా ఆబ్జెక్షన్స్‌ను ఫైల్ చేయవచ్చని తెలిపారు.4 ఏప్రిల్ నాడు తుది ఓటర్ల జాబితా పబ్లికేషన్ చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలు గుర్తించి కనీస సదుపాయాలు కల్పించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లు ఏర్పాటు, బ్యాలెట్ బాక్స్‌లు ఎన్ని అందు బాటులో ఉన్నవి,ఎన్ని అవసరం నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నల్గొండ, వరంగల్, ఖమ్మం నియోజక వర్గ పరిధి లోని అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), అర్డిఓ లు సహయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో వెనుకబడిన దక్షిణ తెలంగాణ

- సంక్షేమ పథకాల అమల్లో రాజకీయ జోక్యం ఉండదు
- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



గత పాలకుల పుణ్యమంటూ దక్షిణ తెలంగాణ అభివృద్ధిలో చాలా వెనుకబడిందని ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పొందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ అధ్యక్షతన 37 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల తర్వాత వివాహం చేసుకున్న వారికి కల్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయల తో పాటు తులం బంగారం కూడా అందిస్తామన్నారు. మహిళలను గౌరవించేదే మనం కోరుకున్న ప్రభుత్వం, మనం ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీనేనని ఆయన అన్నారు. ప్రణాళిక బద్ధంగా 6 గ్యారంటీలను చిత్తశుద్ధితో అమల్లోకి తెస్తుందన్నారు. ఇప్పటికే రెండు క్యారెంటీలను అమలుపెట్టగా అతి త్వరలో 500 రూపాయల గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకాలను కూడా అమలులోకి తేనుంది అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో ఎంపికలో రాజకీయ జోక్యం ఉండదన్నారు. కళ్యాణ్ లక్ష్మీ దరఖాస్తులను లబ్దిదారులు నేరుగా ఎమ్మెల్యే వరకు తీసుకురావద్దని, స్థానిక అధికారులకే ఇవ్వాలని వారు ఒక అధికారిని నా దగ్గరికి పంపిస్తే సంతకాలు పెడతానన్నారు. మనం సేవకులుగా ఉండాలని, మన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ప్రజలను ఇబ్బంది పెట్టే వారిగా ఉండకూడదని సూచించారు. విజయవాడ రహదారి వెంట ఇండస్ట్రియల్ కారిడారిని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారని, ఐటీ సెక్టర్ కూడా ఇక్కడ విస్తరించనుందని, దీని ద్వారా నియోజకవర్గంలో రామన్నపేట, చిట్యాల, నార్కట్ పల్లి మండలాల ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచులు గోదాసు శిరీష పృథ్వీరాజ్, గుత్తా నరసింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, జిల్లెల్ల లక్ష్మమ్మ పెంటయ్య, చిల్లర కైలాసం, ఉప్పు ప్రకాష్, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మాదూరి జ్యోతి రామచంద్ర రావు, ఎర్రోళ్ల లక్ష్మమ్మ నరసింహ, బడుగు రమేష్, ఎండి రెహాన్, గోగు పద్మ సత్తయ్య, ఏనుగు పుష్పమ్మ వెంకటరెడ్డి, పూస బాలమణి బాల నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి, పూస బాలకృష్ణ, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి

- అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పించాలి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సీహెచ్.ప్రియాంకతో కలిసి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.జిల్లాలోని గ్రామ పంచాయతీలలో ప్రాథమిక అవసరాలను గుర్తించి సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామ అభివృద్ధి ప్రణాళిక పై పంచాయతీ కార్యదర్శులతో ఇంజనీరింగ్, మహిళ అభివృద్ధిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన గ్రామపంచాయతీలలో 9టిములలో 409 అంశాలలో అభివృద్ధి ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించాలన్నారు. గ్రామాల్లో పనిచేస్తున్న శాఖలను సమన్వయం చేసుకుని గ్రామ సభలను నిర్వహించి ప్రణాళిక రూపొందించి ఈ - గ్రామసభ పోర్టల్లో వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలను నిర్వహించాలని, శిశు, మహిళా అభివృద్ధి, ఆరోగ్యం అంశాలపై పరిశీలించి గ్రామ సభలో వివరాలు తెలియజేయాలన్నారు. ప్రజలతో, గ్రామ పంచాయతీ పాలకవర్గంలో చర్చించి శానిటేషన్, గ్రామాలలో రోడ్లు, మరుగుదొడ్లు, అంగన్వాడీ కేంద్రాల మరమ్మతులు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, రోడ్లు, భవనాల నిర్మాణాలు, త్రాగునీరు, వ్యవసాయం, ఇతర రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. రూపొందించిన ప్రణాళికల వివరాలను ఈనెల 30వ తేదీలోగా ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ ఫొటో ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తప్పనిసరిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫొటో ఏర్పాటు చేయాలని కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి కి అయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సుమారు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి భారత రాజ్యాంగం ను రచించి మనకు అందజేశారని ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో తప్పనిసరిగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో గణతంత్ర దినోత్సవం రోజున తప్పనిసరిగా ఏర్పాటు చేసేటట్లు ఆదేశాలు జారీచేయాలని ఆయన కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పోతరాజు శేఖర్, బీరం రామదాసులు పాల్గొన్నారు.

రైతు నేస్తం డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- రామన్నపేట



రైతు నేస్తం నూతన డైరీని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డితో కలిసి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అన్ని పథకాలను వేగంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, ఎంపీటీసీలు బడుగు రమేష్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ రైతు సంఘం నాయకులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, బల్గురి అంజయ్య కల్లూరి నగేష్, బావండ్ల పల్లి బాలరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగ పరిరక్షణకు ఉద్యమిద్దాం

- ప్రముఖ అడ్వకేట్ దర్శనం నర్సింహా

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ప్రభుత్వ పాలకులు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని బడా కార్పొరేట్ సంస్థలను పారదోలి విద్యారంగాన్ని పరిరక్షించుకునేందుకు విద్యార్థులంతా ఐక్యమై విద్యార్థి పోరాటాలు నిర్వహించాలని ప్రముఖ అడ్వకేట్ దర్శనం నర్సింహా విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ భవన్లో జరిగిన పిడిఎస్యు జిల్లా మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. 75 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశంలో పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించారు అన్నారు. నేడు విద్యారంగం పూర్తిగా కార్పొరేట్, బహుళ జాతి సంస్థల చేతులలో పాలకులు పెట్టారని పేర్కొన్నారు. వారికే కొమ్ముకాస్తూ దోచుకోవడానికి తలుపులు బార్ల తీశారని, బడా వ్యాపారులకు కార్పొరేట్ శక్తులకు వ్యాపారీకరణకు, గ్లోబలీకరణకు వ్యాపార వస్తువుగా విద్యను మార్చారని ఆరోపించారు. అనంతరం పీడీఎస్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొల్లగిరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యాలయాల్లో విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథమైన విద్యా విధానాన్ని తీసుకురావాల్సిన ప్రభుత్వాలు విద్యార్థులను జీవితకాలం కట్టు బానిసలుగా ఉండే విద్యా విధానం తీసుకువస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నల్లగొండ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వర్కటపు సైదులు, జిల్లా నాయకులు బొంగరాల నరసింహ, కామ్రేడ్ అంజిబాబు, వినీత్ కుమార్, సుసేన,ధనుజ,నవీన్ కుమార్,సాయి, రవి, రాజు,లక్ష్మీ, శ్రీను,అశోక్, మధు,మల్లేష్,రవీందర్, శృతి,రజిత,శ్రావణి, గిరిజ,రమ్య తదితరులు పాల్గొన్నారు.



కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన డీఎస్పీ వెంకటగిరి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ ముందుకు సాగుతూ సామాజిక ఉద్యమాలు చేయడం అభినందనీయమని మిర్యాలగూడ డిఎస్పి వెంకటగిరి అభినందించారు. సోమవారం డిఎస్పి కార్యాలయ ఆవరణలో కెవిపిఎస్ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు అనంతరం కేవిపియస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు రెముడాల పరుశురాములు మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ నిర్వహిస్తున్న సామాజిక ఉద్యమాలు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని, ప్రతిఘటన శక్తిని పెంపొందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం కెవిపిఎస్ పోరాటాలు నిర్వహించి అనేక చట్టాలను సాధించిందని అన్నారు. అదే విధంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ద్వారా రావలసిన నిధులు పక్కదారి పడుతున్నాయని దళిత గిరిజనులకు అందవలసిన నిధులను దారి మళ్లించకుండా దళితుల అభ్యున్నతికే ఖర్చు చేయాలని అన్నారు. నేటికీ కొనసాగుతున్న కులవివక్ష అంటరానితనం సామాజిక అణిచివేతలకు వ్యతిరేకంగా కెవిపిఎస్ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య, కోడి రెక్క రాధిక, జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య తక్కెళ్ళపల్లి శ్యామ్, బొంగరాల వెంకటయ్య దైవ జనార్ధన్, బొల్లంపల్లి రవి, దున్న అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని మృతిపై విచారణ చేపట్టి, న్యాయం చేయాలి

- విద్యార్థి సంఘాల ధర్నా

నవతెలంగాణ-దేవరకొండ

గురుకుల బాలికల పాఠశాల(ఎస్సీ) మల్లేపల్లి 9వ తరగతి చదువుతున్న దాసరి భార్గవి మృతిపై విచారణ చేసి కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ముందు ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. బాధిత కుటుంబానికి ఉద్యోగం ,ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, ఆర్ సి ఓ, ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ ఆధ్వర్యంలో ఎస్సీ గురుకుల ఆర్ సి ఓ అరుణ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లేపల్లి ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో దాసరి భార్గవి మృతి పై సమగ్ర విచారణ జరిపి నాయ్యం చేయాలనీ డిమాండ్ చేశారు. కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ,ఆ కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. నల్గొండ జిల్లాలో వరుసగా గురుకులల్లో విద్యార్థులు చనిపోతున్నారని కారకులైన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్,బుడిగ వెంకటేష్, మహి పాషా,శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌కు పంచాయతీ కార్యదర్శులు సహకరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సోషల్ ఆడిట్ కు పంచాయితీ కార్యదర్శులు సహకరించాలని ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. గ్రామ పంచాయితీ కార్యదర్శులకు,ఫీల్డ్ అసిస్టెంట్లకు,టెక్నికల్ అసిస్టెంట్లకు, సోషల్ ఆడిట్ సిబ్బందికి సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సోషల్ ఆడిట్ కు పంచాయితీ కార్యదర్శులు సహకరించాలని ఆదేశించారు. ప్రతి కార్యదర్శి ఆడిట్ రికార్డులను సిద్ధం చేసుకొని సోషల్ ఆడిట్ తనికికి గ్రామాలలో సిద్ధంగా వుండాలని కోరారు. గ్రామ పంచాయితీ కార్యదర్శులకు,ఫీల్డ్ అసిస్టెంట్లకు,టెక్నికల్ అసిస్టెంట్లకు, సోషల్ ఆడిట్ సిబ్బంది సమన్వయంతో సోషల్ ఆడిట్ ని పూర్తిచేయాలని తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఆర్పి గంగరాజు, డి ఆర్ పి లు, ఎంపిఓ వీరా రెడ్డి, ఏ పి ఓ కళావతి, ,కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్ రావు, పంచాయితీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గట్టు పీర్ల దర్గా ఉరుసు

నవతెలంగాణ-చింతపల్లి

సోమవారం చింతపల్లి మండలంలోని పోలేపల్లి రాంనగర్ సమీపంలోగల గట్టుపీర్ల దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దర్గా నిర్వాహకులు పడకండి జంగయ్య మాట్లాడుతూ తొమ్మిదవ వార్షికోత్సవంగా దర్గా ఉరుసు ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడతాయని, ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తామని, ఎన్నో తరాలుగా ప్రసిద్ధిగాంచిన దర్గా అక్కడ ఉండడం, ప్రతి సంవత్సరం ఇలా మూడు రోజులు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం అన్నదాత అయిన పగడాల మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ పగడాల ముత్తు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు అని తెలిపారు. దర్గాకు పలువురు రాజకీయ ప్రముఖులు దర్గాకు చేరుకుని ప్రార్థనలు నిర్వహించారు. దర్గాకు చేరుకొని దట్టీలను పూలను సమర్పించారు. అనంతరం పార్టీ నాయకులను దర్గా నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దొంతం సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, అంగిరేకుల గోవర్ధన్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, మాజీ ఎంపీటీసీ కాసారపు శ్రీను,మాజీ సర్పంచ్ కొప్పుల జంగయ్య, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మునుకుంట్ల శేఖర్ గౌడ్, బొల్లగోని జంగయ్య గౌడ్, పడకంటి మదర్ గౌడ్,గడియా లింగం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కోడిదూటి శంకర్, దొంతగోని శేఖర్ తదితరులున్నారు.



ఐకేపీ, వీవోఏ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఐకెపి వివోఏల, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం 26000 నిర్ణయించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ కోరారు. సోమవారం తిప్పర్తి మండలంలోని దుప్పలపల్లి గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమానికి హాజరైన రోడ్ల భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి గ్రామపంచాయతీ కార్మికులు, ఐకెపి వివోఎ ఉద్యోగులు వారి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేసి మాట్లాడారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఐకెపి వివోలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అర్హులైన కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పెండింగ్లో ఉన్న వేతనాలని వెంటనే ఇవ్వాలని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు మంత్రాల మంగమ్మ, గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, ఐకెపి వివోఎల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎలక కోటిరెడ్డి, వసంత, నాయకులు పి. మల్లయ్య వి. శ్రీనివాస చారి, సువర్ణ, రమణ, సైదులు, వెంకన్న, జానమ్మ, అనిత, నాగరాజు, ఇమామ్, సునీత, అన్నపూర్ణ, లక్ష్మి, కవిత, మల్లమ్మ, జానకమ్మ, వసుమతి, ఖలీల్, పరుశరాములు, రాణి, రమణ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.



రాముని పేరుతో మోదీ రాజకీయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు

రాముడి పేరుతో రాజకీయం చేస్తూ హిందూ మతాన్ని ప్రోత్స హిస్తూ, ఇతర మతాల పట్ల విద్వేషాన్ని కనబరుస్తూ, భారతదేశ ఐక్యతను సమానత్వాన్ని సౌభ్రతృత్వాన్ని మోడీ దెబ్బతీస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం గట్టుపల మండల కమిటీ సమావేశం కర్నాటి సుధాకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావ్యతిరేక విధానాల అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఒకసారి చైనా పేరు తోటి, మరొకసారి పాకిస్తాన్,కలికిస్తాన్ పేరు తోటి వివిధ రూపాలలో, వివిధ పేర్లతోటిఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన దేశభక్తి పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాల్ని, పాసి జాన్ని పెంచి పోషిస్తూ, నిజా నిజాలను దాచిప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనివారు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల వస్తున్న సందర్భంగా పూర్తికాని రాముడు గుడిలో రాముని విగ్రహాన్ని స్థాపించడం వచ్చేసారు ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పెట్టుకుని రాముడు పేరుతో తోటి నేడు దేశంలో రాజకీయం చేస్తున్నారని అన్నారు. ప్రజలు పేదరికం తోటి అల్లాడుతుంటే పేదరికాన్ని నిర్మించకుండా ఫ్యాషన్ రాజకీయాలు చేస్తున్నారనివాం న్నారు. ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలువిద్య, వైద్యం ప్రజలకు అందించాల్సింది పోయి మతం పేరుతో మనుషుల మధ్యనఅంతరాలు సృష్టిస్తూ, మరణ హోమం సృష్టిస్తున్నారనివారన్నారు. ఈ ప్రమాదాన్ని లౌకిక శక్తులు,ప్రజాస్వామ్య వాదులు,మేధావులు, ప్రజలు అర్థం చేసుకొని మోడీ మతోన్మాదానికి, పాసిజానికివ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.జనవరి 26ననల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రజావ్యతిక విధానాలు అమలపిస్తున్న బిజెపికి వ్యతిరేకంగా జరిగే నిరసన ర్యాలీని జయప్రదం చేయాలనివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, పెద్దగాని నరసింహ, కర్నాటి తుకారం, యాదయ్య, దుబ్బాక శంకర్, వల్గూరి శ్రీశైలం, మూసుకు బుచ్చిరెడ్డి, ఎండి షరీఫ్, జి విశ్వనాథ్చారితదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అయన ప్రజల నుండి 10 దరఖాస్తులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ 5, జిల్లా ఉపాధి కల్పన శాఖ 2, మున్సిపాలిటీలు 2, మహిళా సంక్షేమ శాఖ ఒక్కటి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలో రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లాకార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం స్థానిక ఆర్టీవో ఆఫీస్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలోని రవాణా రంగంలో పనిచేస్తున్న 25 లక్షల మంది కార్మికులకు ప్రమాదం జరిగితే ప్రాణాలకు రక్షణ లేకుండ పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు.లారీ, డీసీఎం, తుఫాన్, మినీ వ్యాన్, జీప్, కార్ , క్యాబ్, గూడ్స్ ట్రాన్స్పోర్ట్,హెయిర్బస్, స్కూల్, ప్రయివేట్ బస్సులు, ట్యాక్సీ, ట్రాక్టర్ ప్రొక్లైనర్, ఓలా, ఉబర్, ఆయిల్ ట్యాంకర్, అంబులెన్స్, ఆటో డ్రైవర్ ల వరకు ట్రాన్స్పోర్ట్ రంగము లో పని చేస్తున్నారని ఆయన వివరించారు.2019 ఎంవీ యాక్టును కేంద్ర ప్రభుత్వం తెచ్చిందన్నారు.కానీ చిన్న చిన్న పొరపాట్లకు కూడ వేలాది రూపాయలు జరిమానాలు వేస్తూ, పెద్దపెద్ద శిక్షలు వేస్తున్నారని తెలిపారు.సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు మాట్లాడుతూ ఫ్రీబస్ స్కీమ్ వలన నష్టపోతున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లకు 4500 రూపాయలు నెలకు బృతి ఇవ్వాలని పేర్కొన్నారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు మూడు నెలలపాటు ఈఎంఐ పై మారిటోరియం ప్రకటించాలని కోరారు.కేరళ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రభుత్వమే ఆన్లైన్ యాప్ తీసుకురావాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎంవీ వి యాక్ట్ 2019ను రాష్ట్రంలో అమలును ఆపాలని పేర్కొన్నారు.భారతీయ న్యాయసంహితను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వి.సాయికుమార్,జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి,వెంకన్న,షఫీ,రామన్న,వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్టహిందువులకు అద్భుత ఘట్టం

- రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిలాఅధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

అయోధ్య రామ మందిరంలో హిందువులంతా గర్వంగా చెప్పుకునేలా శ్రీరామచంద్రుడి ప్రాణ ప్రతిష్టజరగడం హిందువులకు ఒక అద్భుత ఘట్టమని రైస్మిల్లర్స్ అసోసియేషన్జిల్లా అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు.రామ జన్మభూమి అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామమందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద అన్నదాన వితరణ నిర్వహించి మాట్లాడారు. ప్రపంచంలోని హిందువుల అంతా గర్వపడే రోజు ఇది అన్నారు. వందల ఏండ్ల నిరీక్షణ అనంతరం ఎన్నో అడ్డంకులు అవంతరాలు ఎదుర్కొని అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించడమే కాకుండా విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేయడం మనందరి అదృష్టమన్నారు. ఆదర్శవంతుడైన శ్రీరాముని పాలనలో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లారని రామాయణంతోపాటు పుస్తకాల్లో మనం చదువుకున్నామని గుర్తు చేశారు. నాటి రామాయణంలో ఎన్నో గొప్ప విషయాలు భవిష్యత్ తరాలకు అందించారని దాన్ని ఆదర్శంగా చేసుకునే నేడు మన జీవితం సాగుతుందన్నారు. ప్రపంచంలో ఏ మతానికి లేని గొప్పతనం హిందూ మతానికి ఉందని హిందువులంతా ఐక్యంగా ఉండే రాముని బాటలో నడవాలన్నారు. హిందువుల కల అయోధ్య రామ మందిరాన్ని పూర్తిచేసి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేసిన ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ అధినేతలు మీలామహదేవ్, మీలా వాసుదేవ్, ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మీలా వంశీ, ఆర్యవైశ్యసంఘంజిల్లా ఉపాధ్యక్షులు బచ్చుపు రుషోత్తం, పట్టణ అధ్యక్షులు సామ ఆంజనేయులు,రాజేష్, కలకోట లక్ష్మయ్య, దేవరశెట్టి సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్, బిక్కు మల్ల కృష్ణ, మిట్టపల్లి రమేష్, పర్వతం శ్రీధర్, గజ్జల వెంకటరెడ్డి, మంచాల రంగయ్య, తేరటపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం బార్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట 12వ వార్డులోని గణేష్ నగర్ పాతగుట్ట మెయిన్ రోడ్డు ఇండ్ల మధ్యలో నిర్మిస్తున్న మద్యం బార్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ కి వార్డ్ యూత్ సభ్యులతో కలిసి 12వ మున్సిపల్ కౌన్సిలర్ బబ్బూరి మౌనిక శ్రీధర్ సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బడుగు సాయి,ఎం శివ, ఎం కర్ణాకర్, వినయ్ కుమార్ నర్సింగ్ రాము బాబు తదితరులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరించిన బీర్ల

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ డైరీని సోమవారం ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి విద్యుత్ సంస్థలో ప్రమోషన్లు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు



గురవుతున్నారన్న విషయాన్ని ఏంఎల్ ఎ కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లడూతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తన వంతు సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జై వెంకటేశం,డివిజన్ అధ్యక్షులు మీర్జా షకీల్ బేగ్, డివిజన్ కార్యదర్శి టి రమేష్ రెడ్డి,కార్యనిర్వక అధ్యక్షులు పి సత్యనారాయణ,అదనపు కార్యదర్శి గుణగంటి బాబుగౌడ్,కోశాధికారి శ్రీనివాస్ ,ఆంజనేయులు ,రామిరెడ్డి ,సత్తయ్య యాదగిరి ,కొండం శ్రీనివాస్ ,విజయ్ కుమార్ ,బావసింగ్ ,నాగరాజు ,అనిల్ కుమార్ ,కృష్ణ శ్రీనివాస్ ,వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

ఏవీఎం పాఠశాలలో వినూత్న ప్రదర్శన

నవతెలంగాణ-నకిరేకల్



అయోధ్య రామ మందిరం లో ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం ఏవీఎం విద్యాసంస్థల విద్యార్థులు పాఠశాల ఆవరణలో వినూత్న తరహా ప్రదర్శన చేసి పలువురిని అబ్బురపరిచారు. పాఠశాలకు చెందిన తొమ్మిది వందల మంది విద్యార్థులు జైశ్రీరామ్ ఆకృతిని ప్రదర్శించారు. ఆకృతి మధ్యలో జాతీయ జెండా, రామబాణాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏవీఎం విద్యాసంస్థల అధినేత ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్న రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్ రెడ్డి, పి ఆర్ ఓ చందన్ రెడ్డి, ఇంచార్జ్ జితేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే చందుపట్ల గ్రామంలో రాముని శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన టంగుటూరి వరుణ్ సందేశ్ రాముని వేషధారణ ధరించి పలువురిని ఆకట్టుకున్నారు.

బాలరాముని ప్రాణప్రతిష్టాపనా కార్యక్రమం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని పలు గ్రామాలలోని ఆలయాలు సోమవారం రామ జన్మభూమి గా పేరుగాంచిన అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం పురస్కరించుకొని రామ నామస్మరణతో మారుమోగాయి.ఆయా గ్రామాలలో భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకొని,జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొన్ని గ్రామాలలో అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం లైవ్ టెలికాస్ట్ ను ఎల్ఈడి స్క్రీన్ పై ఏర్పాటు చేయడంతో భక్తులు కన్నుల పండుగగా వీక్షించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్,హిందూ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు,పలు పార్టీల నాయకులు,ఆలయ పూజారులు,భక్తులు,పాల్గొన్నారు.

26న కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ర్యాలీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26వ తేదీన నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని ఎస్‌కేఎం నాయకులు కంబాలశ్రీనివాస్,పల్లె వెంకట్‌రెడ్డి కోరారు. సోమవారం కొప్పోజు సూర్యనారాయణ అధ్యక్షతన అనుముల లింగయ్య భవన్‌లో నిర్వహించిన సంయుక్త కిసాన్ మోర్చా సమావేశంలో వారు మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ అవలంబిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ వ్యతిరేకవిధానాల వల్ల రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. రైతు ఉద్యమ సమయంలో ప్రధానమంత్రి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోరారు.రైతులు పండించిన అన్ని ధాన్యాలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు.రుణ విముక్తి చట్టం చేయాలని పంట నష్టపోయి రైతులకు పంటల బీమా పథకం అమలు చేసి పూర్తిస్థాయిలో రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు వట్టెపు సైదులు, దుగ్గి బ్రహ్మం శీలం శ్రీనివాస్,జక్కుల రమేశ్, కనకారావు, వెంకటేశ్వర్లు, నూకలచంద్రం, నాగయ్య,పోషణబోయిన హుస్సేన్, జక్కుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీషు ఒలంపియాడ్‌లో సత్తా చాటిన జయ విద్యార్థులు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో పట్టణంలోని జయ పాఠశాల విద్యార్థులు సత్తా చాటి బంగారు పతకాలు సాధించారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ జయ వేణుగోపాల్‌రావు విద్యార్థులను సోమవారం అభినందించారు.సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ జయ ఐటీ ఒలంపియాడ్ స్కూల్ నుండి 22 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి 22 బంగారుపతకాలను సాధించారని తెలిపారు.5వ తరగతి నుండి జి.చరణ్ సాయి, సిహెచ్.నందు, ఎస్ తారక్‌సాయిరామ్6వ తరగతి నుండి బి వర్షిక, ఎస్.యశస్విని, ఇ సాత్విక్‌రెడ్డి, ఎం.రిత్విక్, ఎస్.వెంకటతేజ,7వ తరగతి నుండి నౌహియ ఫిర్దోస్‌ఖాన్, కె భానుమిత్ర, ఎం.శ్రీనిధి, టి నేహా, కె.శ్రీచరణ్.8వ తరగతి నుండి ఎ.హసిత, ఎస్‌కె. హీరాతన్వీర్, జి లలితాధిత్య, కె సుధీన్దే.9వ తరగతి నుండి కె శరణ్య, ఎ వేద, బి అక్షయ్‌కుమార్, ఎస్‌కె.ఆరిఫ్, సీహెచ్ అక్షయ్ ప్రతిభకనబరిచారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను,అందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ , డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగిజ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. తమ అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా ఇటువంటి విజయాలను భవిష్యత్‌లో కూడా సాధిస్తామని తెలిపారు.తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.వారి వెంట విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

కోలాటం బృందానికి డప్పులు బహుకరణ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన శ్రీరేణుక ఎల్లమ్మ కోలాట బృందానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం నకిరేకల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో డప్పులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు కళాకారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరకు సైదులు, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, కాంగ్రెస్ మండల నాయకులు బొడ్డు శ్రీను, కురుపటి లింగయ్య, చెరకు యాదమ్మ, మేడబొయిన శ్రీనివాస్, గంగాపురం వెంకన్న, చెరకు శంకర్, కురుపటి యాదయ్య, కోలాటం బృందం సభ్యులు కోరబోయిన వాణి, మేడి మణెమ, కురుపటి రాధిక , జనపాల అండాలు తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో సీతారామచంద్ర స్వామికి పూజలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా చిట్యాల పట్టణంలోని శివాలయంలో సోమవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్ రంగా వెంకన్న, బుస్స శ్రీనివాస్, రంగా వీరయ్య, గంజి గోవర్ధన్, ఇరుకుల్ల శ్రీనివాసులు, బొబ్బలి శివశంకర్, మెండే శ్రీను, దాసరి నరసింహ, రెముడాల మధు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రానికి చెందిన ప్రయివేటు టూషన్ టీచర్ కీ.శే షేక్ అలి భార్య హుస్సేన్ బి ఇటీవల గుండె పోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న సమాజ సేవకులు పగడాల సైదులు సోమవారం ఆమె దశదిన కర్మకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుమారుడు రజాక్‌కు10వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి గ్రామంలో సుమారు 50 సంవత్సరాల పాటువారి కుటుంబంలో వాళ్ళ నాన్న రంజాన్ సార్, తరువాత అలిసార్ ఎంతో మందికి విద్యనందిచారని గుర్తు చేశారు. వారి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో యండి సుబాన్, ఖాదర్ వలి ,అలిబాబు, అక్రం, హబీబ్, రహీం, రజీబ్, తదితరులు ఉన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం తిప్పర్తి మండలంలోని పలు గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలను త్వరలో అమలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన పది రోజుల్లోనే మహిళలకు ఉచితం బస్సు హామీని నెరవేర్చమని రానున్న 100 రోజుల్లో ఉచిత విద్యుత్ అమలు చేస్తామని పేర్కొన్నారు. 500 రూపాయల గ్యాస్, అర్హులైన అందరికీ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, ప్లాటు లేని వారికి ప్లాటిచ్చి ఇల్లు నిర్మిస్తామని, ప్రతి మహిళకు 2500 వందల రూపాయలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, ఎంపీపీ నాగులవంచ



విజయలక్ష్మి లింగారావు, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, సర్పంచ్ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మతినేని శ్యామ్సుందర్, వెంకటరామిరెడ్డి, ముత్తినేని శ్రీదేవి, కూన జానయ్య, ఆయా శాఖల అధికారులు, ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యం చేయడమే ప్రజానాట్యమండలి లక్ష్యం

ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్

నవతెలంగాణ-భువనగిరి

ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి వారిలో చైతన్యం తీసుకురావడమే ప్రజానాట్యమండలి లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ప్రజానాట్యమండలి జిల్లా ముఖ్య కళాకారుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల మధ్య స్నేహం శాంతి, స్వేచ్ఛ, సమానత్వం, సమన్యాయం, సౌభ్రాతృత్వం, మానవ వికాసం, మనుషుల మధ్య సోదర భావం పెంపనకు కృషి చేస్తామన్నారు. . ప్రజానాట్యమండలి కార్యదర్శి చెక్క వెంకటేష్ అధ్యక్షత వహించి మాట్లాడారు. సర్దార్ భగత్ సింగ్ జయంతి సెప్టెంబర్ 27 నాడు రాజస్థాన్ రాష్ట్రం అల్వాల్లో ప్రారంభిస్తుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్, జిల్లా అధ్యక్షులు బుష్పాకనరసింహ ఉప్పుల కొమురయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి విద్యా వైద్య రత్న అవార్డు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

దివ్యాంగులకు విద్యను బోధిస్తున్న ప్రత్యేక శిక్షకులు పుడమి జాతీయ సాహితీ వేదిక విద్యా వైద్య రత్న అవార్డును అందజేసింది. గత23 సంవత్సరాల నుండి ప్రత్యేక అవసరాలుగల దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక విద్యను బోదిస్తూ.. స్పీచ్‌థెరపీ, ఫిజియోథెరపీ ద్వారా ప్రస్తుతం చిట్యాల పట్టణంలోని భవిత విద్యా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న బోయ శ్రీనివాసులు జాతీయ విద్యా వైద్య రత్న పురస్కారం అందచేశారు. స్థానిక ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యదర్శి వడిత్యా రాజు సోమవారం టీఎస్‌యుటిఎఫ్ తిరుమలగిరి సాగర్ మండల నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆ సంఘ మండల మహాసభలలో ఈ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.మండల శాఖ అధ్యక్షునిగా ఎరనాగుల సైదులు,ప్రధాన కార్యదర్శిగా గంజి శ్రీదేవి,కోశాధికారిగా నోముల నాగేందర్ ఉపాధ్యక్షులుగా పత్తిపాటి వినయ్ కుమార్, బానోతు కుమారి మహిళా కన్వీనర్ గా షేక్ జానీబేగం,సోషల్ మీడియా కన్వీనర్ గా అనుముల రవీందర్ బాబుకుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ గా బత్తిని శైలజ కార్యదర్శులుగా లావుడి భూపతి, రావోల విజయలక్ష్మి,బానోతు మంగ ఎన్నికైనట్లు తెలియజేశారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇటీవల అకాలంగా మృతి చెందిన అంగన్వాడీ టీచర్ విజయ శ్రీ కుటుంబానికి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అన్నారం సెక్టర్ లో సాల్వెంట్ ఆయిల్ అంగన్వాడీ టీచర్ గా పని చేస్తున్న విజయ శ్రీ అనారోగ్యంతో ఈనెల 20న మృతి చెందింది. జీవో నెంబర్ 11 ప్రకారం మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సాయం చేసినట్లు సిడిపిఓ మమతా తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాములు సూపర్వైజర్లు వి సుశీల, రాధిక అంగన్వాడీ టీచర్లు కవిత, సునీత, పార్వతి, సుజిత, శారద, రాణి,రాధ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఎనుగులదొరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదివే విద్యార్థులకు గురుకుల పరీక్ష రాయడానికిఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో సోమవారం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేశ్వరం సతీష్, ఉపాధ్యాయులు కృష్ణవేణి సంస్థ సభ్యులు ఏల్లాచారి, గిరిబాబు, సైదులు తదితరులు పాల్గోన్నారు.

బాలరాముని ప్రాణ ప్రతిష్ట

నవతెలంగాణ-చండూరు

మండలంలోని ప్రతి గ్రామంలో, మున్సిపల్ కేంద్రంలోనూ అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట చేసిన సందర్భంగా పలు రాముల వారి దేవాలయంలోని ప్రత్యేక పూజలు, ఊరేగింపుతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, చిలుకూరి రాధిక శ్రీనివాస్, అనపర్తి శేఖర్, గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాన-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. చిట్యాల శివారులోని జాయ్ ఫుల్ ఫుడ్ కోర్టులో ఉన్న మిలిటరీ రాజన్న హొటల్ గ్రానియోస్ నిర్వాహకులు భక్తులకు పెద్ద ఎత్తున ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు, పలువురు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు అన్నదానం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అయోధ్యలోని బాల రాముడు విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని కోదండ రామాలయం,హిల్ కాలనీలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అలయకమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎస్.ఐ సంపత్ ప్రారంభించారు. అలయాలనీ్న శ్రీరామస్మరణతో మార్మోగింది. అయోధ్య రామాలయంలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట వేడుక మహోత్సవాన్ని భక్తులు ప్రత్యక్షప్రసారం ద్వారా వీక్షించేందుకు కోదండరామలయం,రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఎల్.ఈ.డి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రామభక్తులు తదితరులు పాల్గొన్నారు.